


# శ్రీమతి పసుమర్తి పద్మజకుమారి రామానుజదాసి

ఆన్లైన్లో ప్రతినిత్యం 500 మందికి నాలాయిర దివ్యప్రబంధ సంత మరియు వ్యాఖ్యాన సహితంగా కాలక్షేపం అనుగ్రహిస్తున్నారు. ఔత్సాహికుల కొరకు వారి ఆన్లైన్ తరగతుల సమాచారం:

**FCC LINK:** https://join.freeconferencecall.com/ppk05052

(ప్రతిరోజు మద్యాహ్నం 3:30 గంటల నుండి 4:30 గంటల వరకు)

**TELEGRAM LINK:** https://t.me/joinchat/LyoBXhelW-PjquDKSmVXfw

**YOUTUBE LINK:** https://www.youtube.com/channel/UCjt5wxMPOBZCmJ2Ww8bh6ng

# తి.మొ.(6-1) వైకల్ పాశురాలు

*1. వైగల్ పూం కజి*వాయ్ । వందు మేయుం కురుకి నంగాళ్ ।
శెయ్ కొళ్ శెన్నెల్ ఉయర్ । తిరువణ్ వండూర్ ఉరైయుం ॥
కైకొళ్ శక్కరత్తు । ఎన్ కనివాయ్ ప్పెరుమానై కండు ।
కైకళ్ కూప్పి చొల్లీర్ । వినై యాట్టియేన్ కాదన్మైయే ॥ (2) 3451

2. కాదల్ మెన్ పెడైయోడు । ఉడన్ మేయుం కరునారాయ్ ।
వేద వేళ్వి యొళి ముజం*గుం । తణ్ తిరువణ్ వండూర్ ॥
నాదన్ ఞాల మెల్లాం ఉండ । నం పెరుమానై కండు ।
పాదం కైతొజు*దు పణియీర్ । అడియేన్ తిరమే ॥

3. తిరంగళాగి ఎంగుం । శెయ్ గళూడు ఉజ*ల్ పుళ్ళినంగాళ్ ।
శిరంద శెల్వం మల్గు । తిరువణ్ వండూర్ ఉరైయుం ॥
కరంగు శక్కర కైక్క । కనివాయ్ పెరుమానై కండు ।
ఇరంగి నీర్ తొజు*దు పణియీర్ । అడియేన్ ఇడరే ॥

4. ఇడరిల్ పోక మూజ్* గి । ఇణైందు ఆడుం మడ అన్నం గాళ్ ।
విడరిల్ వేద ఒలి ముజం*గుం । తణ్ తిరువణ్ వండూర్ ॥
కడలిన్ మేని ప్పిరాన్ । కణ్ణనై నెడుమాలై కండు।
ఉడలం నైందు ఒరుత్తి । ఉరుకు మెన్రు ఉణర్తు మినే ॥

5. ఉణర్త్తల్ ఊడల్ ఉణరుందు । ఉడన్ మేయుం మడ అన్నంగాళ్ ।
తిణర్త్త వణ్డల్ గళ్ మేల్ । శంగు శేరుం తిరువణ్ వండూర్ ॥
పుణర్త్త పూం తణ్ తుజా*య్ ముడి । నం పెరుమానై కండు ।
పుణర్త్త కై ఇనరాయ్ । అడియేనుక్కుం పోర్ట్రుమినే ॥

6. పోర్ట్రియాన్ ఇరందేన్ । పున్నై మేల్ ఉఱై పూం కుయిల్ గాళ్ ।
శేర్ట్రిల్ వాళై తుళ్ళుం । తిరువణ్ వండూరు ఱైయుం ॥
ఆర్ట్రిల్ ఆజి* అంకై । అమరర్ పెరుమానై కండు ।
మార్ట్రం కొండు అరుళీర్ । మైయల్ తీర్వదు ఒరు వణ్ణమే ॥

7. ఒరువణ్ణం శెన్రు పుక్కు । ఎనక్కు ఒన్రురై ఒణ్ కిళియే ।
శెరు ఒణ్ పూం పాజి*ల్ శూజ్* । శెక్కర్ వేళై తిరువణ్ వండూర్ ॥
కరు వణ్ణం శెయ్య వాయ్ । శెయ్య కణ్ శెయ్య కై శెయ్య కాల్ ।
శెరు ఒణ్ శక్కరం శంగు । అడై యాళం తిరుంద క్కండే ॥

8. తిరుంద క్కండెన క్కొన్రు ఉఱై యాయ్ । ఒణ్ శిరు పూవాయ్ ।
శెరుంది ఞాజ*ల్ మగిజ్* । పున్నై శూజ్* తణ్ తిరువణ్ వండూర్ ॥
పెరుందణ్ తామఱై కణ్ । పెరునీళ్ ముడినాళ్ తడంతోళ్ ।
కరుందిణ్ మాముగిల్ పోల్ । తిరుమేని అడిగళైయే ॥

9. అడిగళ్ కైతొజు*దు । అలర్ మేల్ అశైయుం అన్నంగాళ్ ।
విడివై శంగు ఒలిక్కుం । తిరువణ్ వండూరు ఱైయుం ॥
కడియ మాయన్ తన్నై । కణ్ణనై నెడుమాలై కండు।
కొడియ వల్వినై యేన్ । తిరం కూరుమిన్ వేరుకొండే ॥

10. వేరు కొండు ఉమ్మైయాన్ ఇరందేన్ । వెరివంది నంగాళ్ ।
తేరునీర్ పంబై । వడపాలై తిరువణ్ వండూర్ ॥
మారిల్ పోర్ అరక్కన్ । అదిళ్ నీరెజ* శెర్ట్రు ఉగంద ।
ఏరు శేవకనార్కు । ఎన్నైయుం ఉళళ్ ఎన్మింగళే ॥

*11. మిన్ కొళ్ శేర్ పురినూల్ కురళాయ్ । అగల్ ఞాలం కొండ ।
వన్ కళ్వన్ అడిమేల్ । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
పణ్ కొళ్ ఆయిరత్తుళ్ ఇవైపత్తుం । తిరువణ్ వండూర్కు।
ఇణ్ కొళ్ పాడల్ వల్లార్ । మదనర్ మిన్ ఇడైయవర్కే ॥ (2) 3461

## తి.మొ.(6-1) అవతారిక, తి.మొ.(6-1-1)

**ప్రశ్నలు & జవాబులు**

**1.** ఆళ్వార్లు పరమాత్మ యొక్క విరహ వేదన భరించలేక ఏం చేసారు?

**జ.** ప్రయాణం చేయగలిగిన పక్షులను ఆళ్వార్లు తిరువణ్ వండూర్ లో ఉన్న పెరుమాళ్ళ వద్దకు దూతలుగా పంపుతున్నారు.

**2.** నాయకుని వద్దకు నాయిక దూతలను ఎందుకు పంపాలి? (3 కారణాలు వ్రాయండి)

**జ.** 1. నాయకునికి నాయిక ఆర్తి తెలుసుకునే జ్ఞానం ఉండాలి

2. నాయిక లో ఉన్న ఆర్తి తెలిసిన తరువాత రావాలి అనిపించే దయ ఉండాలి

3. రావడానికి తగిన శక్తి ఉండాలి. ఈ లక్షణాలన్నీ ఆళ్వార్ నాయిక దౌత్యం పంపే నాయకునికి సమృద్ధిగా ఉన్నాయి. కనుక నాయకుని వద్దకు నాయిక దూతలను పంపుతున్నారు.



## తి.మొ.(6-1) అవతారిక, తి.మొ.(6-1-1)

### ప్రశ్నలు & జవాబులు

**3.** "భగవన్" అంటే ఏమిటి?

**జ.** "భ" అంటే జ్ఞాన - శక్తులు. "గ" అంటే బల - ఐశ్వర్యములు. "వ" అంటే వీర్య - తేజస్సులు. "న్" అంటే ఈ ఆరు లక్షణములు ఉండటమే కాక ఏ దోష గుణములు లేవు అని తెలియజేస్తోంది.

**4.** ఆళ్వార్లు పక్షులనే ఎందుకు దూతలుగా పంపించారు?

**జ.** 1. సీతమ్మ అంటే రావణునికి భయపడింది కానీ నాయికకు భయం లేదు
2. జ్ఞానం, దయ, శక్తి అనే లక్షణాలన్నీ నాయిక దౌత్యం పంపే స్వామికి ఉన్నాయి కాబట్టి
3. ఏక దేశ వాసిత్వం కారణంగా ఆళ్వార్లు తిరువణ్ వండూర్ లోని పెరుమాళ్ళ వద్దకు పక్షులను దూతలుగా పంపుతున్నారు.



## తి.మొ.(6-1) అవతారిక, తి.మొ.(6-1-1)

### ప్రశ్నలు & జవాబులు

**5.** పాండవులు కృష్ణయ్యను ఆశ్రయించినా ఎందుకు కష్టపడ్డారు?
**జ.** పాండవులు సంపూర్ణ శరణాగతి చేయకుండా కృష్ణయ్యతో పాటు, కొన్ని ధర్మాలను కూడా నమ్ముకున్నారు. అందువలన వారు కష్టపడ్డారు.

**6.** ఈ పాశురాలు మొత్తం ఆళ్వార్ నాయిక ప్రణయరోషంతో చెప్పారని స్వామి _______ నిర్వాహం.
**జ.** స్వామి పరాశర భట్టర్.

**7.** మొదటి పాశురంలో ఏ పక్షులతో దూతప్రేషణ చేసారు?
**జ.** సారస పక్షులు.

**8.** ఈ పాశురాలు కాలక్షేపం చెప్పిన ప్రతిసారి ఆళ్వార్ల పరిస్థితికి స్వామి _______ చాలా దుఃఖించేవారట.
**జ.** స్వామి నంజీయర్.



# తి.మొ.(6-1-2), తి.మొ.(6-1-3)

## ప్రశ్నలు & జవాబులు

9. గతంలో దూతప్రేషణ చేసిన తి.మొ. ఏది?
జ. తి.మొ.(1-4) అమ్ శిఱైయ మడనారాయ్.

10. ఆళ్వార్లు భోదించిన రెండు పద్ధతులేవి?
జ. ఆళ్వార్లు బోధించిన రెండు పద్ధతులు:
1. స్వాపదేశము - ఆళ్వార్లు స్వయంగా (ఆళ్వార్ల పరంగా) అనుగ్రహించిన పాశురాలు
2.అన్యాపదేశము - ఆళ్వార్లు ఇతరుల మాటల ద్వారా తెలియజేసిన పాశురాలు.

11. తిరువణ్ వణ్డూర్ లో స్వామి తిరునామమేమిటి?
జ. పామ్బణైయప్పన్ (మూలవర్లు), కమలనాథన్ (ఉత్సవర్లు).

12. ఆళ్వార్ నాయిక ఎవరితో 2, 3 పాశురాలలో దూతప్రేషణ చేసారు?
జ. 2వ పాశురంలో ఆడ పక్షితో కలిసి మేస్తున్న నార పక్షితో, 3వ పాశురంలో పక్షుల గుంపులతో.



# తి.మొ.(6-1-2), తి.మొ.(6-1-3)

## ప్రశ్నలు & జవాబులు

13. ఒలి, ఒళి అంటే ఏమిటి?
జ. "ఒలి" అంటే శబ్దము, "ఒళి" అంటే ప్రకాశము.

14. ఆళ్వార్ నాయిక ఎవరికి తాము దాసురాలను (అడియేన్) అంటున్నారు?
జ. నారపక్షికి, పక్షులగుంపుకు (2, 3 పాశురాలలో).

15. కైకళ్ కూప్పి, పాదమ్ కై తొ(ఴు)దు, ఇఴఙ్జీ తొ(ఴు)దు అంటే ఏమిటి?
జ. "కైకళ్ కూప్పి" = చేతులు జోడించి అంజలి చేయడం
"పాదమ్ కై తొ(ఴు)దు" = శ్రీపాదములకు చేతులు జోడించి నమస్కరించడం, పాదములపై పడి నమస్కరించడం
"ఇఴఙ్జీ తొ(ఴు)దు" = వంగి తలవంచి నమస్కరించడం.

16. నేటి వ్యాఖ్యానం ద్వారా మనం ఆచరణ పర్యంతం అవలంబించవలసినది ఏమిటి?
జ. ఆచార్యుల వారిని లేదా భాగవతులను చూడగనే మనము చేతులు జోడించి తలవంచి ఆత్మాభిమానాన్ని పక్కన పెట్టి దండవత్ ప్రణామం (సాష్టాంగ నమస్కారం) చేయటం అనేది మనం ఆచరణ పర్యంతం అవలంబించవలసినది.



## తి.మొ.(6-1-4), తి.మొ.(6-1-5)

### ప్రశ్నలు & జవాబులు

**17.** ప్రణయిత్వంలోని మూడు దశలు ఏమిటి?

**జ.** ప్రణయిత్వం లోని మూడు దశలు: 1. ఊడల్ = ప్రణయ రోషము,
2. ఉణర్తల్ = స్నేహం, 3. ఉణర్ న్దు = సంశ్లేషము.

**18.** ఆళ్వార్ నాయిక 4, 5 పాశురాలలో ఎవరితో దూతప్రేషణ చేస్తున్నారు?

**జ.** 4వ పాశురంలో - విశ్లేష దుఃఖమెరుగని, ఎప్పుడూ కలిసి ఉండి సంశ్లేష సుఖాన్ని అనుభవించే హంసలతో,
5వ పాశురంలో - విడిపోవడం వల్ల వచ్చే కష్టాలు సుఖాలు తెలిసినవి కాబట్టి విడిపోకుండా ఎప్పుడూ కలిసి ఉండి సంశ్లేష సుఖాన్ని అనుభవించే హంసలతో..ఆళ్వార్ నాయిక దూత ప్రేషణ చేస్తున్నారు.



## తి.మొ.(6-1-4), తి.మొ.(6-1-5)

**ప్రశ్నలు & జవాబులు**

**19.** ఆళ్వార్లు "నాయిక అవస్థ" లో మొత్తం ఎన్ని తి.మొ.లు అనుగ్రహించారు? ఇప్పటి వరకు ఏ తి.మొ.లు సేవించాము?

**జ.** 17 తిరుమొళ్ళిలు (దశకాలు) అనుగ్రహించారు. ఇప్పటివరకు ఏడు తిరుమొళ్ళిలు సేవించాము. అవి తి.మొ.(1-4) అమ్ శిఱైయ, తి.మొ.(2-1) వాయుమ్, తి.మొ.(4-8) ఏఱాళుమ్, తి.మొ.(5-3) మాశఱు శోతి, తి.మొ.(5-4) ఊరెల్లామ్, తి.మొ.(5-5) ఎఙ్గనేయో, తి.మొ.(5-9) మానేయ్ నోక్కి. ఇపుడు సేవించేది 8వ తి.మొ.(6-1) వైకల్.

**20.** ఆళ్వార్ నాయిక పక్షులతో చేతులు జోడించమని చెప్పడంలో మొదటి పాశురానికి, 5వ పాశురానికి తేడా ఏమిటి?

**జ.** ఆళ్వార్ నాయిక పక్షులతో మొదటి పాశురంలో స్వామిని దర్శించిన తర్వాత రెండు చేతులు జోడించమని చెబుతున్నది. 5వ పాశురంలో స్వామి దగ్గరకు వెళ్లేముందే చేతులు జోడించుకొని వెళ్లండి అని హితము చెబుతున్నది.



## తి.మొ.(6-1-6), తి.మొ.(6-1-7), తి.మొ.(6-1-8)

### ప్రశ్నలు & జవాబులు

**21.** 6వ పాశురంలో దూతలుగా వెళ్తున్న కోకిలలకు తిరిగి వచ్చాక ఏం చెప్పమంటున్నారు ఆళ్వార్ నాయిక?

**జ.** నా యొక్క భ్రమ, క్లేశము, మోహము తొలగిపోయే విధంగా స్వామి యొక్క సమాధానంగా ఒక మంచి మాట చెప్పమంటున్నారు ఆళ్వార్ నాయిక.

**22.** 7,8 పాశురాలలో ఎవరితో దూతప్రేషణ చేసారు?

**జ.** 7వ పాశురంలో చిలుకతో, 8వ పాశురంలో శిఱు పూవై (చిన్న చిలుక) దూతప్రేషణ చేసారు.

**23.** తిరువణ్ వణ్డూర్ లో సముద్రపు ఒడ్డు ఎందుకు ఎర్రగా ఉంది?

**జ.** సముద్రపు ఒడ్డున కల పూ తోటలలోని పుప్పొడి గాలికి ఎగిరి వచ్చి ఇసుక మీద పడటం వలన సముద్రపు ఒడ్డు ఎర్రగా ఉన్నది.



# తి.మొ.(6-1-6), తి.మొ.(6-1-7), తి.మొ.(6-1-8)

## ప్రశ్నలు & జవాబులు

**24.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?
**జ.** పిళ్ళై యముదనార్, స్వామి పరాశర భట్టర్.

**25.** తిరువణ్ వణ్ణూర్ ఏ ఏ వృక్షాలతో చుట్టబడి ఉంది?
**జ.** శెరున్ది, ఇరువిడి, పొగడ, పొన్న వృక్షములతో చుట్టబడి ఉంది.

**26.** ఆళ్వార్ నాయిక 8వ పాశురంలో పరమాత్మ యొక్క ఏ పరత్వ చిహ్నములను తెలిపారు?
**జ.** "పెరుతణ్ తామరైకణ్" - విశాలమైన చల్లనైన తామర పుష్పముల వంటి నేత్రములు, "పెరు నీళ్ ముడి" - మిక్కిలి దీర్ఘమైన కిరీటము, "నాల్ తడన్తోళ్" – నాలుగు విశాలమైన భుజములు, "కరు తణ్ మా ముకిల్ పోల్ తిరుమేని" - నల్లని చల్లనైన గొప్ప మేఘము వంటి తిరుమేని, "అడికళ్" - శ్రీ పాదములు.



# తి.మొ.(6-1-9), తి.మొ.(6-1-10), తి.మొ.(6-1-11)

## ప్రశ్నలు & జవాబులు

**27.** దూతలన్నింటిలోకి తుమ్మెదలనే ఎందుకు ప్రత్యేకం అంటున్నారు?

**జ.** తుమ్మెదను సంస్కృతంలో "షట్పదీ" అంటారు. మన సంప్రదాయంలో మంత్రరత్నమనబడే ద్వయమంత్రం కూడా ఆరు పదములతో కూడిన షట్పదీయే. అందుచేత ఆ ద్వయమంత్ర ప్రతిపాద్యులైన శ్రీః శ్రియఃపతులను పొందటానికి తుమ్మెద రాయబారమే సరియైనదని ఆళ్వారుల భావన.

**28.** జీవేశ్వరుల సంబంధం _______ వంటిది అని పెద్దల నిర్వాహం.

**జ.** భార్యాభర్తల వంటిది.

**29.** 9వ పాశురంలో ఎవరితో దూతప్రేషణ చేసారు?

**జ.** పూవుల మీద సంచరించే హంసలతో దూతప్రేషణ చేసారు.

**30.** రావణుని సంహరిస్తే రామునికెందుకు ఆనందం?

**జ.** మునుల జీవితాలను రక్షించినందుకు, సీతమ్మను విడిపించి కలిసినందుకు, లంకను విభీషణునికి అప్పగించినందుకు..రామునికి ఆనందం.



## తి.మొ.(6-1-9), తి.మొ.(6-1-10), తి.మొ.(6-1-11)

### ప్రశ్నలు & జవాబులు

**31.** 9వ పాశురంలో ఎందుకు స్వామి ఏకాంతంగా ఉన్నప్పుడే తన గోడును విన్నవించమంటున్నారు నాయిక?

**జ.** దయాస్వరూపిణి అయిన తాయార్ల సమక్షంలో ఐతే తప్పక తమ దుఃఖం తీరుతుందని స్వామి ఏకాంతంగా ఉన్నప్పుడే తన గోడును విన్నవించమంటున్నారు నాయిక.

**32.** 10వ పాశురంలో "ఉళళ్" అనడంలో స్వామి తిరుమాలైయాణ్డాన్ మరియు స్వామి యెమ్బెరుమానార్ల నిర్వాహాలేమిటి?

**జ.** "స్వామి విశ్లేషదుఃఖంతో నాయిక ప్రాణాలు విడిచింది అనుకుంటాడేమో ఇంకా నేను జీవించే (ఉళళ్) ఉన్నాను అని చెప్పండి" అంటూ ఆళవందార్లు అనుగ్రహించినట్లుగా స్వామి తిరుమాలైయాణ్డాన్ గారి నిర్వాహం. ప్రణయిత్వ గుణం కల స్వామి ఉన్నారంటే ఖచ్చితంగా నాయిక ఉంటుంది కనుక ఆళవందార్ల నిర్వాహం కాదు..."నీ రక్ష్యకోటిలో ఒకతె ఇంకా (ఉళళ్) ఉన్నది అని చెప్పండి" అంటూ స్వామి యెమ్బెరుమానార్ల నిర్వాహం.

**తి.మొ.(6-1) వైకల్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=L1FSS_I_aaI&list=PLaXO6I4dXRbkCJf-ya589D5ejaHvLs-MJ&index=7
**తి.మొ.(6-1) వైకల్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkCJf-ya589D5ejaHvLs-MJ



*1. మిన్నిడై మడవార్ గళ్ నిన్నరుళ్ శూడువార్ । మున్పునాన్ అదు అంజువన్ ।
మన్నుడై ఇలంగై । అరణ్ కాయంద మాయవనే ॥
ఉన్నుడైయ శుండాయం నాన్ అరివన్ । ఇనియదు కొండు శెయివదెన్ ।
ఎన్నుడైయ పందుం కజ*లుం । తందు పోకు నంబీ ॥ (2) 3462

2. పోకు నంబి । ఉన్ తామరై పురై కణ్ణి మైయుం శెవ్వాయ్ మురువలుం ।
ఆ కులంగళ్ శెయ్య । అజి* దర్కే నోర్ట్రిమే యాం ॥
తోకై మా మయిలార్ గళ్ నిన్ అరుళ్ శూడువార్ । శెవి ఓశై వైత్తెజ* ।
ఆకళ్ పోగవిట్టు । కుజ*ల్ ఊదు పోయిరుందే ॥

3. పోయిరుందు నిన్ పుళ్ళువం అరియాద వర్కు । ఉరైనంబి । నిన్ శెయ్య
వాయిరుం కనియుం కంగళుం । విపరీత మిన్నాళ్ ॥
వేయిరుం తడం తోళినార్ । ఇత్తిరు అరుళ్ పెరువార్ యవర్ కొల్ ।
మాయిరుం కడలై కడైంద । పెరుమానాలే ॥

4. ఆలినీళ్ ఇలై ఏజు*లగం ఉండు । అన్రు నీ కిడందాయ్ । ఉన్ మాయంగళ్
మేలై వానవరుం అరియార్ । ఇని ఎంపరమే ॥
వేలినేర్ తడం కణ్ణినార్ । విళైయాడు శూజ*లై చూజ్*వే నిన్రు ।
కాలి మేయిక్క వల్లాయ్ । ఎమ్మై నీకజ* రేలే ॥

5. కజ*రేల్ నంబి । ఉన్ కైతవం మణ్ణుం విణ్ణుం నన్ గరియుం। తిణ్ శక్కర
నిజ*రు తొల్ పడైయాయ్ । ఉనక్కు ఒన్రు ఉణర్తువన్ నాన్ ॥
మజ*రు తేన్ మొజి*యార్గళ్ నిన్నరుళ్ శూడువార్ । మనం వాడి నిర్క । ఎం
కుజ*రు పూవై యొడుం । కిళియోడుం । కుజ*గేలే ॥

6. కుజ*కి ఎంగళ్ కుజ*మణన్ కొండు । కోయిన్మై శెయిదు కన్మం ఒన్రిల్లై ।
పజ*కి యాం ఇరుప్పోం । పరమే ఇత్తిరు వరుళ్ గళ్ ॥
అజ*కియార్ ఇవ్వులగు మూన్రుక్కుం । తేవిమై తగువార్ వలర్ ఉళర్ ।
కజ*కం ఏరేల్ నంబి । ఉనక్కుం ఇళైదే కన్మమే ॥

7. కన్మం అన్రు ఎంగళ్ కైయిల్ పావై పరిప్పదు । కడల్ ఞాలం ఉండిట్ట ।
నిన్మలా నెడియాయ్ । ఉనక్కేలుం పిజై* పిజై*యే ॥
వన్మమే శొల్లి ఎమ్మై నీ విళైయాడుది । అదు కేట్కిల్ ఎన్నైమార్ ।
తన్మ పావం ఎన్నార్ । ఒరు నాన్రు తడి పిణక్కే ॥

8. పిణక్కి యావైయుం యావరుం । పిజ*యామల్ పేదిత్తుం పేది యాదదు । ఓర్
కణక్కిల్ కీర్తి వెళ్ళ । క్కదిర్ ఞాన మూర్తి ఇనాయ్ ॥
ఇణక్కి ఎమ్మై ఎం తోజి*మార్ విళైయాడ పోదుమిన । ఎన్న పోందోమై ।
ఉణక్కి నీవళై త్తాల్ । ఎన్ శొల్లాయ్ ఉగవాద వరే ॥

9. ఉగవైయాల్ నెంజం ఉళ్ళురుగి । ఉన్ తామరై త్తడంకణ్ విజి* గళిన్ ।
అగవలై పడుప్పాన్ । అజి*త్తాయ్ ఉన్ తిరువడి యాల్ ॥
తగవు శెయిదిలై ఎంగళ్ శిర్ట్రిలుం । యాం అడుశిరు శోరుం కండు । నిన్
ముగ ఒళి తిగజ* । మురువల్ శెయిదు నిన్రిలైయే ॥

10. నిన్రిలంగు ముడియినాయ్ । ఇరుపత్తోర్ కాల్ అరశు కళైకట్ట ।
వెన్రి నీళ్ మజు*వా । వియన్ ఞాలం మున్ పడైత్తాయ్ ॥
ఇన్రి ఇవ్వాయర్ కులత్తై । వీడుయ్య తోన్రియ కరుమాణిక్క చ్చుడర్ ।
నిన్రన్నాల్ నలివే పడువోం ఎన్రుం । ఆయిచ్చి యోమే ॥

*11. ఆయిచ్చి యాగియ వన్మెయాల్ । అన్రు వెణ్ణెయ్ వార్తైయుళ్ । శీర్ట్రు ముండు అజు*
కూత్త వప్పన్ తన్నై । కురుగూర్ చడగోపన్ ॥
ఏత్తియ తమిజ్* మాలై । ఆయిరత్తుళ్ ఇవైయుం ఓర్ పత్తిశై యొడుం ।
నాత్తన్నాల్ నవిల ఉరైపార్కు । ఇల్లై నల్ కురవే ॥ (2) 3472

# తి.మొ.(6-2) మిన్నిడై పాశురాలు

## తి.మొ.(6-2) అవతారిక

### ప్రశ్నలు & జవాబులు

**33.** ప్రణయకోపంతో నాయిక ఏం చేసింది?

**జ.** ఆలస్యంగా వచ్చిన స్వామితో మాట్లాడవద్దు అనుకుని, అతనికి తెలియని ఒక స్థలానికి పోయి ఆ స్వామికి కనబడకుండా దాక్కున్నది.

**34.** ఇలా చేయడం సబబేనా? ఇంతకు మునుపు ఎవరైనా ఇలా చేసారా?

**జ.** సబబే. ఇంతకు మునుపు సీతాపిరాట్టి ఇలా చేసింది. ఆళ్వార్ నాయికకు సీతమ్మకు తేడా లేదు.

**35.** నేటి వ్యాఖ్యానుగుణంగా స్వామి నమ్మాళ్వార్లు పరమాత్మ పరంగా ఎన్ని దశలు అనుభవించారు? అవి ఏవి?

**జ.** 5 దశలు. అవి బద్ధుల స్థితి, ముముక్షుల స్థితి, ముక్తుల స్థితి, నిత్యుల స్థితి, పిరాట్టి స్థితి.

**36.** నేటి అవతారికలోని రెండు ముఖ్యమైన వివరణలు ఏమిటి?

**జ.** నాయిక స్థితి, పెరుమాళ్ళ స్థితిని గురించిన వివరణలు.



## తి.మొ.(6-2) అవతారిక

### ప్రశ్నలు & జవాబులు

**37.** నాయిక స్వామి నుండి తప్పించుకోవడానికి ఎక్కడ దాక్కున్నారు? ఎవరితో కలసి దాక్కున్నారు? ఏమేమి దాచారు?

**జ.** నాయిక స్వామి నుండి తప్పించుకోవడానికి అవిశ తోటలో దాక్కున్నారు. చెలికత్తెలతో కలసి దాక్కున్నారు. చిలుకలు గోరువంకలు వంటి చేతనాలను, బంతి గచ్చకాయలు వంటి అచేతనాలను దాచారు.

**38.** ఇంతకు మునుపు స్వామిని చేరకుండా నాయిక దూరమవ్వాలనుకున్న తి.మొ. ఏది? అప్పుడు ఎందుకు దూరమవ్వాలి అనుకున్నారు?

**జ.** గతంలో తి.మొ.(1-5) వళవేఱ్ఱులకు లో తమ నైచ్యానుసంధానాన్ని తలుచుకొని దూరమవ్వాలనుకున్నారు నాయిక.

**39.** భగవద్విషయంలో ఆళ్వార్లకున్న రుచికి ఋజువు ఈ తి.మొ. అని స్వామి _______ చెప్తూ, ఇది నాయిక యొక్క ప్రణయరోషమును తెలుపుతుందన్నారు.

**జ.** స్వామి పరాశర భట్టర్.



# తి.మొ.(6-2-1)

## ప్రశ్నలు & జవాబులు

**40.** కోపంలో ఉన్న నాయిక రామ పరాక్రమాన్ని ఎందుకు వర్ణిస్తున్నది?

**జ.** తనను వశపరచుకునేందుకే స్వామి ఏకపత్నివ్రతుని వలె నిజాయితీగా ప్రవర్తిస్తూ, శత్రుదుర్భేద్యమైన లంకను, రావణుని సంహరించాడని ఆయన కపటం తాను ఎరుగుదునని నాయిక ప్రణయకోపంతో అంటున్నది.

**41.** ఎన్నడూ లేనిది ఆళ్వార్లు "నాది" అంటూ బంతి,గచ్చకాయలను తమవి అని ఎందుకంటున్నారు?

**జ.** స్వస్వరూప జ్ఞానమున్న ఆళ్వార్లు "నాది" అన్నారంటే అది పరమాత్మకే చెందినది అని అర్థం;"నావి" అనుట ద్వారా ఆ స్వామి వాటిని వదిలి వెళితే, ఆయన స్పృశించిన ఆ వస్తువులను తాము భోగ్యంగా స్వీకరించవచ్చు అని;తన ప్రాణసఖి అయిన నాయిక యొక్క వస్తువులను విడచి స్వామి నిలువలేడు కనుక వాటిని ఇచ్చి వెళ్ళమన్న సందర్భంలో "నావి" అన్నారు.



# <u>తి.మొ.(6-2-1)</u>

## ప్రశ్నలు & జవాబులు

**42.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** స్వామి శిరియాత్తాన్, స్వామి ఆళవందార్లు.

**43.** "మిన్నిడై" అనుట ద్వారా _______ గుణాన్ని, "మడవార్ కళ్" అనుట ద్వారా _______ గుణాన్ని చెప్పారు ఆళ్వార్లు.

**జ.** దేహగుణము (వైరాగ్య సూచకమైన నడుము సౌందర్యం), ఆత్మగుణము (సిగ్గు / భయం / వైవర్ణ్యం / విధేయత).

**44.** _______ అనే రెండక్షరాలు మృత్యువునిస్తే, _______ అనే మూడక్షరాలు ఆత్మోజ్జీవనాన్ని (పరమపదాన్నే) ఇస్తాయి.

**జ.** రెండక్షరాలు = "మమ", మూడక్షరాలు = "న మమ".



## తి.మొ.(6-2-2), తి.మొ.(6-2-3)

**ప్రశ్నలు & జవాబులు**

**45.** నాయిక పొమ్మంటే, కొంటెకృష్ణయ్య ఏం చేసాడు?
**జ.** రెండు మూడడుగులు ముందుకు వేసి ఆమెను సమీపించబోయాడు.

**46.** తి.మొ. దివ్యప్రబంధంలో _______ బ్రహ్మవిద్యలు ప్రకాశింపబడుతున్నాయి.
**జ.** 32.

**47.** కణ్ణన్ నుండి నాయిక ముఖం త్రిప్పుకుని వెనక్కు ఎందుకు తిరిగింది?
**జ.** నాయికను చూసి స్వామి ఆనందిస్తున్నాడని, అలా కాకుండా ఆయన్ని బాధపెట్టాలని; అలాగే వెలవెలపోయిన తన ముఖాన్ని, కన్నీటిని ఆ స్వామి చూస్తే తాను ఓడిపోయాననుకుంటాడు అని ప్రణయకోపంతో ముఖం త్రిప్పుకుని వెనక్కు తిరిగింది నాయిక.

**48.** ప్రణయకోపంతో ఉన్న ఈ పాశురాలను అరయర్లు ఎలా అభినయించాలని స్వామి ఎమ్బార్లు సూచించారు?
**జ.** స్వామిని నాయిక చేత్తో త్రోసినట్లు, కాలితో స్పృశించినట్లు అరయర్ స్వామి అభినయం చేస్తుంటే, అది ఆ స్వామికి ఆనందదాయకమే కాని శిక్ష కాదు కనుక పెడముఖం పెట్టి నుంచున్న విధంగా అభినయించమని స్వామి ఎమ్బార్లు సూచించారు.



## తి.మొ.(6-2-2), తి.మొ.(6-2-3)

### ప్రశ్నలు & జవాబులు

**49.** కణ్ణన్ తన ప్రియురాళ్ళను కలుసుకోవడానికి 2వ పాశురంలో నాయిక ఏ ఉపాయం చెప్పారు?

**జ.** గోవులను పిలిచే మిషతో వేణుగానం చేయమని చెప్పారు.

**50.** 3వ పాశురంలో క్షీరసాగరమథనం చేసిన వృత్తాంతం ఎందుకు చెప్పారు?

**జ.** ప్రేయసుల విరహంతో స్వామి కూడా క్షీరసాగరమథనం నాటి మంధర పర్వతం వలె నలిగిపోతున్నాడు అనీ;ఆనాడు లక్ష్మీదేవిని పొందిన దానికన్నా ఈనాడు తన ప్రియురాళ్ళను పొందినందుకు మెరిసిపోతున్నాడు అని చెప్పడానికి క్షీరసాగరమథనం చేసిన వృత్తాంతం చెప్పారు.

**51.** నాయిక పొమ్మన్నా, ఎందుకు ఆమెను చూసి అంతగా ఆనందిస్తున్నారు కణ్ణన్?

**జ.** ప్రయోజనాన్ని ఆశించైనా స్వామిని రమ్మనేవారు లేరు, అటువంటి ఈ లోకంలో పరమాత్మ రాక ఆలస్యమైనందుకు పొమ్మనే చనువు, ప్రేమ కల ఆళ్వార్ నాయికను చూసి అంతగా ఆనందిస్తున్నారు కణ్ణన్.

**52.** స్వామి ఎమ్బార్లు ఈ మిన్నిడై పాశురాలు అనుగ్రహిస్తుంటే స్వామి _______ "వైరాగ్యసంపన్నులు ఈ ప్రణయకలహాన్ని భలే చెప్తున్నారే" అని చమత్కరించారట.

**జ.** పిళ్ళై ఉఱంగా విల్లి దాసర్ (ధనుర్దాసు).



# తి.మొ.(6-2-4), తి.మొ.(6-2-5)

## ప్రశ్నలు & జవాబులు

**53.** తి.మొ.(1-1-1) పాశురం _______ సారముగా పెద్దలు అభివర్ణిస్తారు.
**జ.** విశిష్టాద్వైత సిద్ధాంత సారము.

**54.** 4వ పాశురంలో పరమాత్మ చేసిన రెండు అఘటితఘటనా సామర్థ్యములేవి?
**జ.** ఆనాడు ప్రళయ సమయంలో సప్తలోకాలను కడుపులో పెట్టుకొని లేత మర్రి ఆకు మీద పవళించినది, ఒక గడ్డిపరకైనా మొలవడానికి అవకాశం లేని ఇసుక దిబ్బలలో ఆవులను మేపగలిగిన చేష్టితములు.

**55.** నాయిక ప్రణయకోపంతో ఉన్నదని మధ్యవర్తులతో చెప్పించాలని చూసిన స్వామి! ఎవరా మధ్యవర్తులు?
**జ.** గోరువంకలు, చిలుకలు.

**56.** తన దోషాలనే చెప్తున్న నాయికతో తన గుణాలను గురించి ఎవరిని అడగమని చెప్పారు స్వామి? (5వ పాశురం)
**జ.** తేజస్సుగల చక్రమును అడగమని చెప్పారు స్వామి.



# తి.మొ.(6-2-6), తి.మొ.(6-2-7)

## ప్రశ్నలు & జవాబులు

57. వైష్ణవ గోష్ఠిలో ప్రవేశించాలంటే ఏమి కావాలి? ఏమి కూడదు?

జ. వైష్ణవ గోష్ఠిలో ప్రవేశించాలంటే, వారి సమ్మతి కావాలి, కూడనిది అహంకారం.

58. నాయిక ఈ బొమ్మ "నాది" అంటే స్వామి ఎందుకు దానిని తనదంటున్నారు?

జ. తనని ఆశ్రయించినవారు దేనిని అభిమానిస్తారో, దానిని స్వామి కూడా ఆదరిస్తాడు. అంతే కాక, స్వస్వరూప జ్ఞానం తెలిసిన నాయిక "నాది" అంటే అది ఆమెకు అంతర్యామి అయిన స్వామిదే కనుక.

59. నాయిక అన్నయ్యకి తెలుస్తే స్వామి సంగతి ఏమౌతుంది?

జ. నాయికను గురించి స్వామి చెప్పే రహస్యపు మాటలను ఆమె సోదరులు వింటే తప్పా-ఒప్పా అని ఆలోచించక, స్వామిని కర్రతో తంతారు అంటుంది నాయిక.

60. స్వామిని బొమ్మ ఎందుకు తీసుకువెళ్ళద్దు అంటుంది నాయిక?

జ. ఆ బొమ్మ స్వామి ప్రియురాళ్ళది కాదు కనుక, వారు ఆక్షేపిస్తారని, వాళ్ళు ఒద్దనగానే స్వామి కూడా వదిలేస్తాడని, నాయికకు కూడా స్వామి బొమ్మను తీసుకోవడం ఇష్టం లేదు కనుక, బొమ్మను తీసుకువెళ్ళద్దు అంటుంది నాయిక.



## తి.మొ.(6-2-8), తి.మొ.(6-2-9)

**ప్రశ్నలు & జవాబులు**

**61.** తోటలో నాయికను ఎందుకు అడ్డుకున్నాడు కృష్ణయ్య?

**జ.** వాళ్ళు వెళ్ళకుండా ఆగితే చూస్తూ ఆనందిద్దామని, తోసుకుని వెళితే స్పర్శసుఖాన్ని అనుభవిద్దామని..తోటలో నాయికను అడ్డుకున్నాడు కృష్ణయ్య.

**62.** నాయిక ఇసుకగూడును ఎందుకు పాడు చేసాడు చిలిపి కృష్ణయ్య?

**జ.** కోపమొచ్చిన తన ప్రేయసి ఈ చర్యతో, తిట్టడానికైనా తనతో మాట్లాడుతుందని.

**63.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులెవరు?

**జ.** స్వామి నఞ్జీయర్, స్వామి అప్పాన్.

**64.** నాయిక దూతప్రేషణ చేసిన తుమ్మెదలను _______ గాను, హంసలను _______ గాను స్వాపదేశంగా పెద్దలు అనుగ్రహిస్తారు.

**జ.** స్వామి యెమ్బెరుమానార్లు, స్వామి ఆళవందార్లు.

**65.** భగవద్విషయంలో మనం ఈడుపడేలా చేసిన (ఘటకులు) పురుషకారభూతులైన ఆచార్యులను ఆశ్రయణదశలో స్మరించాలా (స్తుతించాలా)? లేక భోగదశలోనా?

**జ.** నిత్యమూ స్తుతించాలి.

**దామోదరనామ వృత్తాంత సంకీర్తనమ్ -**
https://www.youtube.com/watch?v=dXI2-5dXTo8&list=PLaXO6I4dXRbnlaFQYDdS24jkGKXc9Imii&index=9



## తి.మొ.(6-2-8), తి.మొ.(6-2-9)

### ప్రశ్నలు & జవాబులు

**66.** పరాఙ్కుశ నాయిక వలె గోదమ్మ ఇసుకగూళ్ళు కట్టుకుంటే, అల్లరి కృష్ణయ్య వాటిని తన శ్రీపాదములతో తొక్కి పాడుచేసిన తి.మొ. (నాచ్చియార్ తిరుమొழிలో) ఏది?

**జ.** నాచ్చియార్ తిరుమొழிలో రెండవది "నామమాయిరమ్".

**67.** శేషభూతులైన ఆశ్రితులకూ, శేషియైన స్వామికీ కూడా కావలసినది _______.

**జ.** స్వామి శ్రీపాదములే.

**68.** నాయిక తన చెలులందరితో కలసి ఏమి ఆరగించాలనుకుంటుంది? పాశురపదంతో పాటు స్వాపదేశార్థాన్ని కూడా వ్రాయండి.

**జ.** చిన్న ప్రసాదం, భగవద్గుణానుభవం.

**69.** స్వామి ఏ వల వేసి నాయికను లోబరుచుకోవాలనుకుంటున్నాడు?

**జ.** తన చూపుల వల.

**తి.మొ.(6-2) మిన్నిడై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=cSpvUj7Qe_Y&list=PLaXO6I4dXRbnlaFQYDdS24jkGKXc9Imii&index=10

**తి.మొ.(6-2) మిన్నిడై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnlaFQYDdS24jkGKXc9Imii



## తి.మొ.(6-2-10), తి.మొ.(6-2-11)

**ప్రశ్నలు & జవాబులు**

**70.** తి.మొ. దివ్యప్రబంధంలో నాయిక దూతప్రేషణ చేసిన పక్షులను ఆచార్యులతో పోల్చి _______ అనే గ్రంథంలో స్వామి _______ అనుగ్రహించారు.

**జ.** ఆచార్యహృదయం, స్వామి అళ్గగియ మణవాళ పెరుమాళ్ నాయనార్.

**71.** తి.మొ.(6-2) మిన్నిడై పాశురముల ఫలశృతి ఏమిటి?

**జ.** "భగవత్ అలాభం" అనే దారిద్ర్యం కలుగదు (నిత్య భగవద్గుణానుభవ ప్రాప్తి కలుగును).

**72.** కృష్ణయ్యకి అప్పుడే దగ్గరయినా "బాధపడుతున్నాము" అని నాయిక ఎందుకు అన్నారు?

**జ.** కృష్ణానుభవం స్థిరంగా ఉండదు, మరల విశ్లేషం కలుగునేమే అనే భయం కారణంగా ఎప్పుడూ బాధపడుతూనే ఉన్నాము అన్నారు నాయిక.

**73.** "యిరుపత్తోర్ కాలరశుకళై కట్ట" అనుట ద్వారా ఏ అవతారం గురించి చెప్తున్నారు?

**జ.** 21 సార్లు ఆసుర స్వభావం కల రాజులను సంహరించిన పరశురామావతారం.



*1. నల్ కురవుం శెల్వుం । నరకుం శువర్గము మాయ్ ।
వెల్ పగైయుం నట్పుం । విడముం అముదము మాయ్ ॥
పల్ వగైయుం పరంద । పెరుమాన్ ఎన్నై ఆళ్వానై ।
శెల్వం మల్గు కుడి । తిరువిణ్ణగర్ కండేనే ॥ (2) 3473
2. కంద ఇన్బం తున్బం । కల క్కంగళుం తేర్ట్రము మాయ్ ।
తండముం తణ్మైయుం । తజ*లుం నిజ*లు మాయ్ ॥
కండుకొళ్ తర్కరియ । పెరుమాన్ ఎన్నై ఆళ్వాన్ ఊర్ ।
తెణ్ తిరై పునల్ శూజ్* । తిరు విణ్ణగర్ నల్ నగరే ॥
3. నగరముం నాడుగళుం । ఞానముం మూడము మాయ్ ।
నిగరిల్ శూజ్* శుడరాయ్ ఇరుళాయ్ । నిలనాయ్ విశుంబాయ్ ॥
శిగర మాడంగళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
పుగర్ కొళ్ కీర్తి అల్లాల్ ఇల్లై । యావర్కుం పుణ్ణియమే ॥
4. పుణ్ణియం పాపం । పుణర్చి పిరివెన్రు ఇవై యాయ్ ।
ఎణ్ణమాయ్ మరప్పాయ్ । ఉణ్మై యా ఇన్మయాయ్ అల్లనాయ్ ॥
తిణ్ణ మాడంగళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
కణ్ణన్ ఇన్నరుళే । కండు కొణ్మిన్ గళ్ కై తవమే ॥
5. కైతవం శెమ్మై । కరుమై వెళు మైయు మాయ్ ।
మెయ్ పొయ్ ఇళమై । ముదుమై పుదుమై పజ* మైయుమాయ్ ॥
శెయిద తిణ్ మదిళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
పెయ్ ద కావు కండీర్ । పెరుం దేవుడై మూవులగే ॥
6. మూ ఉలగంగళు మాయ్ అల్లనాయ్ । ఉగప్పాయ్ మునివాయ్ ।
పూవిల్ వాజ్* మగళాయ్ తవ్వైయాయ్ । పుగజా*య్ పజి*యాయ్ ॥
దేవర్ మేవిత్తొజుం* । తిరువిణ్ణగర్ చేరంద పిరాన్ ।
పావియేన్ మనత్తే । ఉరైగిన్ర పరం శుడరే ॥
7. పరం శుడర్ ఉడంబాయ్ । అజు*క్కు ప్పదిత్త ఉడంబాయ్ ।
కరందుం తోన్రియుం నిన్రుం । కైతవంగళ్ శెయిదుం ॥ విణ్ణోర్
శిరంగళాల్ వణంగుం । తిరువిణ్ణగర్ చేరందపిరాన్ ।
వరం కొళ్ పాదమల్లాల్ ఇల్లై । యావర్కుం వన్ శరణే ॥
8. వన్ శరణ్ శురర్కాయ్ । అశురర్కు వెం కూర్ట్రము మాయ్ ।
తన్ శరణ్ నిజ*ర్ కీజ్* । ఉలగం వైత్తుం వైయాదుం ॥
తెన్ శరణ్ దిశైక్కు । తిరువిణ్ణగర్ చేరంద పిరాన్ ।
ఎన్ శరణ్ ఎన్ కణ్ణన్ । ఎన్నై ఆళుడై ఎన్నప్పనే ॥

9. ఎన్నప్పన్ ఎనక్కాయ్ । ఇగుళాయ్ ఎన్నై పెఱ్ఱ వళాయ్ ।
పొన్నప్పన్ మణియప్పన్ । ముత్తప్పన్ ఎన్ అప్పనుమాయ్ ॥
మిన్నప్పొన్ మదిళ్ శూజ్* । తిరువిణ్ణగర్ చేరంద వప్పన్ ।
తన్నొప్పారిల్ అప్పన్ । తందనన్ తన తాళ్ నిజ*లే ॥
10. నిజ*ల్ వెయ్యిల్ శిరుమై పెరుమై । కురుమై నెడు మైయుమాయ్ ।
శుజ*ల్వన నిర్పన । మఱ్ఱుమాయ్ అవై అల్లనుమాయ్ ॥
మజ*లై వాయ్ వందు వాజ్* । తిరువిణ్ణగర్ మన్ను పిరాన్ ।
కజ*ల్ గళ్ అన్ఱి మఱ్ఱోర్ గళై । కణ్ణిలం కాణ్మింగళే ॥
*11. కాణ్మిన్ గళ్ ఉలగీర్ ఎన్ఱు । కణ్ ముగప్పే నిమిరింద ।
తాళిణై యన్ తన్నై । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
ఆయిరత్తు । తిరువిణ్ణగర్ పత్తుం వల్లార్ ।
కోణై ఇన్ఱి విణ్ణోర్క్కు । ఎన్ఱుం ఆవర్ కురవర్ గళే ॥ (2) 3483

# తి.మొ.(6-3) నల్ కురవుమ్ పాశురాలు

# తి.మొ.(6-3) అవతారిక, తి.మొ.(6-3-1), తి.మొ.(6-3-2)

## ప్రశ్నలు & జవాబులు

**74.** తి.మొ. దివ్య ప్రబంధంలో కేశముల వర్ణన, నేత్రముల వర్ణన, కుచముల (వక్షోజాల) వర్ణనల యొక్క అంతరార్థం ఏమిటి?

**జ.** పరమాత్మ పట్ల వ్యామోహం, జ్ఞానం, భక్తిని సూచిస్తాయి (వరుసగా).

**75.** సృష్టికి కారణమైన త్రివిధ కారణములు ఏవి?

**జ.** ఉపాదాన, నిమిత్త, సహకారి అనే త్రివిధ కారణములు కూడా పరమాత్మే.

**76.** పరమాత్మను చేరుకోవడానికి ప్రాప్యము - ప్రాపకము _______.

**జ.** ఆ స్వామియే.

**77.** నల్ కురవుమ్ పాశురాలలో _______ క్షేత్రానికి మఙ్గళాశాసనం చేసారు.

**జ.** తిరువిణ్ణగర్.



## తి.మొ.(6-3) అవతారిక, తి.మొ.(6-3-1), తి.మొ.(6-3-2)

**ప్రశ్నలు & జవాబులు**

**78.** మొదటి రెండు పాశురాలలో ఏఏ పరస్పర విరుద్ధ పదార్థాలలోని పరమాత్మ యొక్క వ్యాపకత్వాన్ని తెలిపారు?

**జ.** దారిద్ర్యము - సంపద, నరకము - స్వర్గము, జయించే ద్వేషము - స్నేహము, విషము - అమృతము, కంటికి కనిపించే సుఖ - దుఃఖములు, కలత - ప్రశాంతత, ఆగ్రహము - అనుగ్రహము, వేడిఅగ్ని - చల్లని నీడ....వంటి పరస్పర విరుద్ధ పదార్థాలలోని పరమాత్మ యొక్క వ్యాపకత్వాన్ని తెలిపారు.

**79.** తిరువిణ్ణగర్ లోనివారి సంపద ఎటువంటిది?

**జ.** పరమాత్మకు చేసే కైంకర్యం అనే సంపద.

**80.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులు ఎవరు?

**జ.** స్వామి తిరుక్కురుగై పిరాన్ పిళ్ళాన్, స్వామి పరాశర భట్టర్, స్వామి నల్లార్ (నమ్బి), స్వామి భగవత్సేనాపతి మిశ్రర్ (శ్రీ సేనాపతిదాసులు).



# తి.మొ.(6-3-3), తి.మొ.(6-3-4), తి.మొ.(6-3-5), తి.మొ.(6-3-6)

## ప్రశ్నలు & జవాబులు

**81.** ముల్లోకాలు అంటే ఏవి?

**జ.** 1) "కృతకము" - అవాన్తర ప్రళయంలో నశించి, తర్వాత మరల సృష్టింపబడే లోకాలు. ఇవి "అధోఃలోకాలు" అయిన - అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, పాతాళ లోకములు (7) మరియు భూలోక, భువర్లోక, సువర్లోకములు (3) (మొత్తం10). 2) "అకృతకము"- అవాన్తర ప్రళయంలో నశించని లోకాలు. ఇవి జనోలోక, తపోలోక, సత్యలోకములు. 3) "కృతకాకృతకము"- అవాన్తర ప్రళయంలో మునుగుట చేత కృతకము అనీ, స్వరూపనాశనము లేకపోవుట చేత అకృతకము అని చెప్పబడే మహర్లోకము.

**82.** దేవతలు ఈ భూమిపై అడుగు పెట్టడానికి ఆలోచిస్తే, ఆ దేవతలకంటే గొప్పవారైన నిత్యసూరులు ఆదరంతో కొలిచేది ఎవరిని?

**జ.** తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడైన స్వామిని. (ఒప్పిలియప్పన్).

**83.** భక్తులు మార్గం తప్పినప్పుడు కష్టాల రూపంలో వారిని శిక్షించడం కూడా పరమాత్మ యొక్క ________లో భాగమే.

**జ.** రక్షణ.

**84.** మన ప్రయత్నము, పరమాత్మ కీర్తి.. ఈ రెండింటిలో ఉజ్జీవన హేతువు ఏది?

**జ.** మన ప్రయత్నము ప్రతిబంధకము, పరమాత్మ కీర్తియే అందరికీ ఉజ్జీవన హేతువు.



## తి.మొ.(6-3-7),తి.మొ.(6-3-8), తి.మొ.(6-3-9), తి.మొ.(6-3-10), తి.మొ.(6-3-11)

### ప్రశ్నలు & జవాబులు

**85.** కూడని వారిని కూడా తన గుణాలతో ఓడించిన వాడు ఎవరు?

**జ.** తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడైన ఒప్పిలియప్పన్.

**86.** తల్లి, తండ్రి, సఖి, భోగ్యవస్తువులు అన్నీ ఆళ్వార్లకి పరమాత్మ అయితేమనకు రక్షకమేది? (అంతరార్థం వ్రాయండి)

**జ.** పరమాత్మ శ్రీపాదములే రక్షకము, అంతరార్థంగా ఆళ్వారాచార్యుల అభిమానమే మనకు ఉత్తారకం.

**87.** తిరువిణ్ణగర్ లోని పంచబేరముల తిరునామములు వ్రాయండి.

**జ.** ఎన్నప్పన్, పొన్నప్పన్, మణియప్పన్, ముత్తప్పన్, ఒప్పిలియప్పన్.

**88.** నల్ కురవుమ్ పాశురముల ఫలశ్రుతి ఏమిటి?

**జ.** నల్ కురవుమ్ పాశురములు అధికరించినవారు నిత్యసూరులచేత గౌరవింపబడతారు.

**తి.మొ.(6-3) నల్ కురవుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=LB4WxmOV8Kc&list=PLaXO6I4dXRbn6o-7hNC4oLEdRwHNe2LVW&index=5

**తి.మొ.(6-3) నల్ కురవుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbn6o-7hNC4oLEdRwHNe2LVW



*1. కురవై ఆయిచ్చ్రియ రోడు కోత్తదుం । కున్ర మొన్రు ఏందియదుం ।
ఉరవు నీర్ పొయిగ్గై నాగం కాయుం దదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
అరవిల్ పళ్ళి ప్పిరాన్ తన్ । మాయవినై గళైయే అలర్ట్రి ।
ఇరవు నన్ పగలుం తవిర్ గిలం । ఎన్న కురై నమక్కే ॥ (2)

2. కేయ తీంగుజ*ల్ ఊదిర్ట్రుం । నిరై మేయ త్తదుం । కెండై ఒణ్ కణ్
వాళ పూంగుజ*ల్ పిన్నై తోళ్ గళ్ మణం దదుం । మర్ట్రుం పల ॥
మాయక్కోల ప్పిరాన్ తన్ । శెయిగ్గై నినైందు మనం కుజైం*దు ।
నేయత్తోడు కజిం*ద పోదు । ఎనక్కు ఎవ్వులగం నిగరే ॥

3. నిగరిల్ మల్లరై శెర్ట్రదుం । నిరై మేయత్తదుం నీనెడుం కై ।
శిగర మాకళిరు అట్టదుం । ఇవై పోల్వనవుం పిరవుం ॥
పుగర్ కొళ్ శోదిప్పిరాన్ తన్ । శెయిగ్గై నినైందు పులంబి । ఎన్రుం
నుగర వైగల్ వైగ పెర్ట్రిన్ । ఎనక్కేన్ ఇని నోవదువే ॥

4. నోవ ఆయిచ్చి ఉరలోడు ఆర్క్క । ఇరంగిర్ట్రుం । వంజ పెణ్ణై
శావప్పాల్ ఉండదుం । ఊర్ శగడం ఇర చాడియదుం ॥
తేవక్కోల పిరాన్ తన్ । శెయిగ్గై నినైందు మనం కుజైం*దు ।
మేవ క్కాలంగళ్ కూడినేన్ । ఎనక్కేన్ ఇని వేండువదే ॥

5. వేండిత్తేవర్ ఇరక్క వందు పిరందదుం । వీంగు ఇరుళ్ వాయ్ ।
పూండు అన్రనై పులంబ పోయ్ । అంగోరాయ్ కులం పుక్కదుం ॥
కాండల్ ఇన్రి వళరందు । కంజనై తుంజ వంజం శెయిదదుం ।
ఈండు నాన్ అలర్ట్రి పెర్ట్రిన్ । ఎనక్కెన్న ఇకల్ ఉళదే ॥

6. ఇగల్ కొళ్ పుళ్ళై పిళందదుం । ఇమిల్ ఏర్ గళ్ శెర్ట్రదువుం ।
ఉయిర్ కొళ్ శోలై క్కురుందు ఒశిత్తదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
అగల్ కొళ్ వైయం అళంద మాయన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
పగల్ ఇరా ప్పరవ పెర్ట్రిన్ । ఎనెక్కెన్న మనప్పరిప్పే ॥

7. మనప్పరిపోడు । అజు*క్కు మానిడ శాదియిల్ తాన్ పిరందు।
తనక్కు వేండు ఉరుకొండు । తాన్ తన శీర్ట్రత్తినై ముడిక్కుం ॥
పున త్తుజా*య్ ముడిమాలై మార్పన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
నినైక్కుం నెంజుడైయేన్ । ఎనక్కు ఇనియార్ నిగర్ నీణిలత్తే ॥

8. నీణిలత్తొడు వాన్ వియప్ప । నిరై పెరుంబోర్ కళ్ శెయిదు ।
వాణన్ ఆయిరందోళ్ తుణిత్తదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
మాణియాయ్ నిలం కొండ మాయన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
కాణుం నెంజు ఉడైయేన్ । ఎనక్కిని ఎన్న కలక్కం ఉండే ॥

9. కలక్కు ఏజ్* కడల్ ఏజ్* మలై । ఉలగేజుం* కజి*య క్కడాయ్ ।
ఉలక్కు తేర్ కొడు శెన్ర మాయముం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
వలక్కై క్కఆజి* ఇడక్కై క్క శంగం । ఇవై ఉడై మాల్ వణ్ణనై ।
మలక్కు నా ఉడై యేర్కు । మారుళ తోయిమ్మణ్ణిన్  మిశైయే ॥
10. మణ్ మిశై ప్పెరుం బారం నీంగ । ఓర్ బారదమా పెరుం పోర్
పణ్ణి । మాయంగళ్ శెయిదు । శేనైయై పాజ్* పడ నూర్ట్రిట్టు పోయ్ ॥
విణ్ మిశైత్తన తామమే పుగ । మేవియ శోదితన్ తాళ్ ।
నణ్ణి నాన్ వణంగ ప్పెర్ట్రేన్ । ఎనక్కు ఆర్ పిరర్ నాయకరే ॥
*11. నాయకన్ ముజు* ఏజు*లగుక్కు మాయ్ । ముజు* ఏజు*లకుం । తన్
వాయకం పుగవైత్తు ఉమిజుం*దు అవైయాయ్ । అవై అల్లను మాయ్ ॥
కేశవ నడిఇణై మిశై । కురుగూర్ చడగోపన్ శొన్న ।
తూయ ఆయిరత్తు ఇప్పత్తాల్ । పత్తరావర్ తువళిన్రియే ॥  (2)   3494

## తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్ పాశురాలు

## తి.మొ.(6-4) అవతారిక, తి.మొ.(6-4-1), తి.మొ.(6-4-2)

### ప్రశ్నలు & జవాబులు

**89.** అన్ని కృష్ణ చేష్టితములుండగా ఎందుకు ముందుగా రాసలీలే చెప్తున్నారు?
**జ.** శ్రీకృష్ణపరమాత్మ దర్శింప చేసిన రీతిలోనే తామనుభవిస్తూ అనుగ్రహిస్తున్నారు. ముందుగా రాసలీలనే దర్శింపచేసిన కారణంగా దానితోనే ప్రారంభించారు.

**90.** నిత్యసూరులు కూడా తమకు సాటిరారు అని ఎందుకంటున్నారు ఆళ్వార్లు?
**జ.** నిత్యసూరులు పరమాత్మను నేరుగా అనుభవిస్తూ ఆనందిస్తే, ఆళ్వార్లు తమ స్మృతిపథంలో అనుభవిస్తూ ఆనందాన్ని పొందుతున్నారు. అందుకని నిత్యసూరులు కూడా తమకు  సాటిరారు అని అంటున్నారు ఆళ్వార్లు.



# తి.మొ.(6-4) అవతారిక, తి.మొ.(6-4-1), తి.మొ.(6-4-2)

## ప్రశ్నలు & జవాబులు

**91.** ఆళ్వార్లు అమితానందంతో అనుగ్రహించిన తి.మొ.లు ఏవి? ఏది మిక్కలి ఆనందం కలిగి ఉంది? ఎందుచేత?

**జ.** ఆళ్వార్లు అమితానందంతో అనుగ్రహించినవి - తి.మొ.(3-10) శన్మమ్ పలపల మరియు తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్. ఐతే శన్మమ్ పలపలలో లోకులను చూసి, వారిలా లౌకికవిషయాలలో తాము సక్తమవ్వలేదని తృప్తి చెందారు. కానీ కురవైయాయ్ చ్చియర్ లో స్వయంగా కృష్ణయ్యే తన చేష్టితములను దర్శింప చేయగా మిక్కిలి ఆనందంతో తృప్తులవుతున్నారు. అందుకే (6-4)లోని ఆనందమే ఎక్కువ.

**92.** తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్ మొత్తం పాశురాలలో _______ చేష్టితములు మాత్రమే చెప్తారు.

**జ.** శ్రీకృష్ణపరమాత్మ.



## తి.మొ.(6-4-3), తి.మొ.(6-4-4), తి.మొ.(6-4-5)

**ప్రశ్నలు & జవాబులు**

**93.** మల్లురను సంహరించిన చేష్టితము తర్వాత ఆవులను మేపడం ఎందుకు చెప్పారు?

**జ.** 1. మల్లులను సంహరించిన చేష్టితము తర్వాత ఆవులను మేపడం చెప్పారు ఎందుకంటే మొదటగా కృష్ణయ్యది దేవకీ తనయుడైన క్షత్రియ జన్మ, దానికి తగినట్లుగా మల్లులను సంహరించాడు. ఆ తరువాత యశోదా నందనుడైన గోప జన్మ దానికి తగినట్లుగా ఆవులను మేపాడు.

2. ఆవులను ఎలా మేపాడో, అలాగే మల్లురను కూడా సునాయాసంగా జయించాడు. అందుకే ఈ విధంగా చెప్పారు.

**94.** ఆళ్వార్లు ఎందుకు తమకు ఏ కొరత/దుఃఖం లేదంటున్నారు?

**జ.** ఆళ్వార్లు తమకు ఎటువంటి కొరత, దుఃఖం లేదంటున్నారు ఎందుకంటే

1. పరమపదం చేరి ఆనందం అనుభవించడం కాకుండా, ఇక్కడే కాలమంతా స్వామిని అనుభవించి ఆనందం పొందడం వల్ల,
2. పరమాత్మకు ఎటువంటి కొరత లేదు కనుక తమకు కొరత లేదని,
3. పరమాత్మ శరీరి తాము శరీరమని, పరమాత్మ తమకు ఆత్మ అని, ఆత్మకు కొరత లేనప్పుడు శరీరానికి కొరత ఉండదు కనుక తమకే కొరత లేదంటున్నారు.



<u>**తి.మొ.(6-4-3), తి.మొ.(6-4-4), తి.మొ.(6-4-5)**</u>

**ప్రశ్నలు & జవాబులు**

**95.** పరమాత్మ ఎందుకు కృష్ణయ్యగా అవతరించాడు?

**జ.** పరమాత్మను బ్రహ్మాది దేవతలు ప్రార్థించగా, తాను ఇచ్చా మాత్రంగానే వచ్చి కృష్ణయ్యగా అవతరించాడు.

**96.** గతంలో _______ తి.మొ.లో చీకటిని నిందించిన ఆళ్వార్లు ఈ కురవై తి.మొ.లో చీకటిని ఆరాధించారు.

**జ.** తి.మొ.(5-4) ఊరెల్లామ్ తుఞ్జి.

**తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=GgHwcoKtMcE&list=PLaXO6I4dXRbkIMdWgufU7v9no2y4nmBR1&index=6

**తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkIMdWgufU7v9no2y4nmBR1



# తి.మొ.(6-4-6), తి.మొ.(6-4-7), తి.మొ.(6-4-8)

## ప్రశ్నలు & జవాబులు

**97.** కృష్ణుడుకి కోపమా!! ఆ కోపం తీరడానికి ఏం చేసాడు?

**జ.** కృష్ణ పరమాత్మ తల్లి వంటి వాడు. తనను ఆశ్రయించుకుని ఉన్న ఆశ్రితులను ఎవరైనా కష్టపెడితే ఆయనకు కోపం. అటువంటి వారి దుఃఖాన్ని చూసి సహించలేక ఆశ్రితుల యొక్క శత్రువులను సంహరించి తన కోపాన్ని పోగొట్టుకుంటాడు.

**98.** పరాత్పరుడ్ని గుర్తించక, దేవతాంతరములను ఆశ్రయించిన బాణాసురునికేమయింది?

**జ.** రుద్రుడిని ఆశ్రయించిన బాణాసురుడి చేతులు (భుజములు) కృష్ణయ్య చేత సంహరించబడ్డాయి. (ఆశ్రయించేది చేతులు ద్వారానే కనుక).

**99.** 6వ పాశురంలో కణ్ణన్ యొక్క ఏఏ చేష్టితములు అనుగ్రహించారు?

**జ.** 3 చేష్టితములు చెప్పారు. 1. బకాసుర వృత్తాంతము 2. సప్త వృషభ భంజన 3. కుంద వృక్షం (బండి గురుగింజ) రూపంలో ఉన్న అసురుడిని సంహరించడం చెప్పారు.

**100.** కణ్ణన్ ని గురించి చెప్తూ ఎందుకు వామనుని గురించి ప్రస్తావించారు?

**జ.** కొరత లేని అందం, తేడాలు లేకుండా అందరినీ ఏకరూపంగా రక్షించడం, ఆశ్రిత పక్షపాతం, విలాసచేష్టతములు ఇలా కృష్ణయ్యను పోలి ఉండటంవల్ల వామన మూర్తికి, కృష్ణయ్యకి తేడా కనిపించక కృష్ణయ్య గురించి చెప్తూ వామన మూర్తి గురించి ప్రస్తావించారు.



# తి.మొ.(6-4-9), తి.మొ.(6-4-10), తి.మొ.(6-4-11)

## ప్రశ్నలు & జవాబులు

101. శ్రీకృష్ణపరమాత్మ బ్రాహ్మణ పుత్రులను పరమపదం నుండి తీసుకురావడంలోని ఆంతర్యమేమిటి?

జ. అర్జునుడు బ్రాహ్మణ పుత్రుల విషయంలో ప్రగల్భాలు పలికి స్వప్రయత్నంతో (తనకున్న జ్ఞానం, శక్తి పరమాత్మ ఇచ్చినవే అని మరచి) తానే రక్షిస్తాను అని శపథం చేసి రక్షించలేకపోతాడు. అర్జునుడిలో తలెత్తిన ఈ అహంకారం పోగొట్టడానికే ఇలా కృష్ణయ్య బ్రాహ్మణ పుత్రులను తీసుకుని రావడంలో ఆంతర్యం.

102. "దోషాలులేని భక్తులు అవుతారు" అనడంలో ఏ దోషాలను గరించి చెప్పారు?

జ. ఒకే అవతారానికి (కృష్ణావతారానికి) ఈడుపడకుండా ఇతర అవతారాలపైకి బుద్ధి ప్రసరించడమే ఇక్కడ పేర్కొన్న దోషం.



## తి.మొ.(6-4-9), తి.మొ.(6-4-10), తి.మొ.(6-4-11)

**ప్రశ్నలు & జవాబులు**

**103.** ఇక్కడ భూమికి భారం అయినవారు అక్కడ (పరమపదంలో) ఎందుకని భారం కారు?

**జ.** ఈ భూమి మీద అహంకార స్పర్శ కలిగి ఉంటారు, అందుకు భారం. పరమాత్మ చేత సంహరించబడ్డాక అహంకార - మమకార స్పర్శ తొలగి, శేషత్వ జ్ఞానంతో, పరిపూర్ణ విశ్వాసంతో తమ సమస్త భారాన్ని పరమాత్మ యందు ఉంచిన వారవడంచేత వారు పరమపదంలో భారం కారు.

**104.** _______ రూపంలో ఉన్న రథమును, _______ రూపంలో ఉన్న మూలప్రకృతిలో కూడా అద్భుతంగా నడిపిన ఆశ్చర్యకర చేష్టితము చేసాడు కృష్ణయ్య.

**జ.** స్థూల రూపంలో ఉన్న రథమునుసూక్ష్మ రూపంలో ఉన్న మూల ప్రకృతిలో.



*1. తువళిల్ మామణి మాడం ఓంగు । తులైవిల్లి మంగలం తొజుం*
ఇవళై । నీరిని అన్నైమీర్ । ఉమక్కు ఆశై ఇల్లై విడుమినో ॥
తవళ ఒణ్ శంగు శక్కరం ఎన్ఱుం । తామరై తడం కణ్ ఎన్ఱుం ।
కువళై ఒణ్ మలర్ కణ్ గళ్ నీర్ మల్గ । నిన్ఱు నిన్ఱు కుమురుమే ॥ (2) 3495

2. కుమురుం ఓశై విజ* ఒలి । తులైవిల్లి మంగళం కొండు పుక్కు ।
అముద మెన్ మొజి*యాళై । నీర్ ఉమక్కు ఆశై ఇన్ఱి అగర్ఱ్రినీర్ ॥
తిమిర్ కొండాలొత్తు నిర్కుం । మర్ఱు ఇవళ్ తేవతేవ పిరాన్ ఎన్ఱే ।
నిమియుం వాయొడు కంగళ్ నీర్ మల్గ । నెక్ ఒశిందు కరైయుమే ॥

3. కరైకొళ్ పైం బొజి*ల్ తణ్ పణై । తులైవిల్లి మంగలం కొండుపుక్కు ।
ఉరైకొళ్ ఇన్ మొజి*యాళై । నీర్ ఉమక్కు ఆశై ఇన్ఱి అదర్ఱ్రినీర్ ॥
తిరైకొళ్ పౌవత్తు చేరంద దుం । తిశై ఞాలం తావి అళందదుం ।
నిరైకళ్ మేయత్తదుమే పిదర్ఱ్రి । నెడుం కణ్ నీర్ మల్గ నిర్కుమే ॥

4. నిర్కుం నాన్ మఱై వాణర్ వాజ్* । తులైవిల్లి మంగలం కండపిన్ ।
అర్కమొన్ఱుం అర ఉరాళ్ । మలిందాళ్ కండీ రివళ్ అన్నై మీర్ ॥
కర్కుం కల్వి ఎల్లాం । కరుం కడల్ వణ్ణన్ కణ్ణపిరాన్ ఎన్ఱే ।
ఒర్క మొన్ఱుం ఇలళ్ । ఉగందు గందు ఉళ్ మగిజుం*దు కుజై*యుమే ॥

5. కుజై*యుం వాళ్ ముగత్తు ఏజై*యై । తులై విల్లి మంగలం కొండుపుక్కు ।
ఇజై* కొళ్ శోది శెంతామరై క్కణ్ పిరాన్ । ఇరుందమై కాట్టినీర్ ॥
మజై* పెయ్ తాలొక్కుం కణ్ణనీరినొడు । అన్ఱు తొట్టుం మైయాందు । ఇవళ్
నుజై*యుం శిందై యుళ్ అన్నై మీర్ । తొజుం* అత్తిశై ఉర్ఱు నోక్కియే ॥

6. నోక్కుం పక్కమెల్లాం । కరుంబొడు శెన్నెలోంగు శెందామరై ।
వాయక్కుం తం పొరునల్ । వడకరై వణ్ తులై విల్లి మంగలం ॥
నోక్కుమేల్ అత్తిశై యల్లాల్ । మరు నోక్కిలళ్ వైగల్ నాడొరుం ।
వాయిక్కోళ్ వాశగముం । మణి వణ్ణన్ నామమే ఇవళ్ అన్నైమీర్ ॥

7. అన్నైమీర్ అణి మా మయిల్ । శిరుమాన్ ఇవళ్ నమ్మై కైవలిందు ।
ఎన్న వార్త్తై యుం కేట్కురాళ్ । తులైవిల్లి మంగలం ఎన్ఱల్లాల్ ॥
మున్నం నోర్ఱ్ర విదికొలో । ముగిల్ వణ్ణన్ మాయంగొలో । అవన్
శిన్నముం తిరునామముం । ఇవళ్ వాయనగళ్ తిరుందవే ॥

8. తిరుంద వేదముం వేళ్వియుం । తిరుమా మగళిరుందాం । మలిందు
ఇరుందు వాజ్* పొరునల్ । వడగరై వణ్ తులై విల్లి మంగలం ॥
కరుం తడం కణ్ణి కైతొజు*ద । అన్నాళ్ తొడంగి ఇన్నాళ్ దొరుం ।
ఇరుందు ఇరుందు అరవింద లోశన । ఎన్ఱెన్ఱే నైందు ఇరంగుమే ॥

9. ఇరంగి నాడొరుం వాయ్ వెరీ ఇ । ఇవళ్ కణ్ణనీర్ గళ్ అలమర ।
మరంగళుం ఇరంగుం వగై । మణివణ్ణవో ఎన్ఱు కూవుమాల్ ॥
తురంగం వాయ్ పిళందాన్ ఉరై । తులై విల్లి మంగలమెన్ఱు । తన్
కరంగళ్ కూప్పి త్తొజుం* । అవ్వూర్ తిరునామం కర్ఱ్ర తర్పిన్నై యే ॥

10. పిన్నై కొల్ నిలం మామగళ్ కొళ్ । తిరుమగళ్ కొళ్ పిరందిట్టాల్ ।
ఎన్న మాయంగొలో । ఇవళ్ నెడుమాల్ ఎన్ఱే నిన్ఱు కూవుమాల్ ॥
మున్ని వందు అవన్ ఇన్ఱిరుందు రైయుం । తులై విల్లి మంగలం ।
శెన్నియాల్ వణంగుం । అవ్వూర్ తిరునామం । కేట్పట్టదు శిందైయే ॥

*11. శింద్రై యాలుం శొల్లాలుం శెయ్ గ్రైయి నాలుం । దేవ పిరానైయే ।
తంద్రై తా ఎన్రు అడైంద । వణ్ కురుగూర్  అవర్ శడగోపన్ ॥
ముంద్రై ఆయిరత్తుళ్ ఇవై । తులై విల్లి మంగలత్తై శొన్న।
శెం తమిజ్* పత్తుం వల్లార్ । అడిమై శెయివార్ తిరుమాలుక్కే ॥  (2)  3505

## తి.మొ.(6-5) తువళిల్ పాశురాలు

# తి.మొ.(6-5) అవతారిక, తి.మొ.(6-5-1)

## ప్రశ్నలు & జవాబులు

**105.** నాయిక చేసిన త్రివిధ కైంకర్యాలు, వాటిని సూచించే పాశుర పదములు వ్రాయండి.

**జ.** 1. కాయిక కైంకర్యం - "తులైవిల్లిమఙ్గలమ్ తొழுమ్" ఈ పాశుర పదం ద్వారా ఈ క్షేత్రంలో ఉన్న అరవిందలోచనన్, దేవపిరాన్ స్వామికి చేతులతో నమస్కరిస్తున్నారు నాయిక.

2. వాచిక కైంకర్యం - "తవళవొణ్ శఙ్గ శక్కర మెన్ను మ్" ఈ పాశుర పదం ద్వారా శంఖు చక్రాలను ధరించిన స్వామి అని నోటితో పలుకుతున్నారు.

3. మానసిక కైంకర్యం - "నిన్ఱు నిన్ఱు కుమిఱుమే" ఈ పాశుర పదం ద్వారా మానసికంగా పరమాత్మను తలుచుకుని లోలోపల కుమిలిపోతూ బాధను అనుభవిస్తున్నారు.

**106.** తి.మొ.(1-1-1) మొదటి పాదంలో శారీరక మీమాంసాశాస్త్రంలోని చతుఃస్సూత్రిలోని ప్రథమ అధికరణమైన _______ సారమును, రెండవ పాదంలో ద్వితీయ అధికరణమైన _______ సారమును తెలిపారు.

**జ.** జిజ్ఞాసాధికరణం, జన్మాద్యాధికరణం.



# తి.మొ.(6-5) అవతారిక, తి.మొ.(6-5-1)

**ప్రశ్నలు & జవాబులు**

**107.** తిరుతాయార్లు ప్రథమావధి అయిన _______ను ఆరాధిస్తే, నాయిక చరమావధి అయిన _______ను ఆరాధిస్తున్నారు.

**జ.** పరమపదంలో ఉన్న పరమపదనాథుని, అర్చామూర్తిని (ప్రస్తుతం అరవిందలోచనన్, దేవపిరాన్ స్వామిని).

**108.** "భగవద్విషయమునకు పాతవారు, క్రొత్తవారు అనిలేదు, తెలిసినవారు చెప్పగా ఆదరం కలవారు వినుట" అని వ్యాఖ్యానిస్తూ శ్రీమద్రామాయణం నుండి _______తో _______ చెప్పడాన్ని ఉదహరించారు.

**జ.** భరతునితో గుహన్ పెరుమాళ్ చెప్తున్నారు.

**తి.మొ.(6-5) తువళిల్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=TRNJaipYNI4&list=PLaXO6I4dXRblraHezL3ks-JY7R8ysZ9RO&index=6

**తి.మొ.(6-5) తువళిల్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblraHezL3ks-JY7R8ysZ9RO



## తి.మొ.(6-5-2), తి.మొ.(6-5-3)

### ప్రశ్నలు & జవాబులు

109. ఆళ్వార్ నాయిక మాటలు ఎటువంటివి?

జ. ఆళ్వార్ నాయిక మాటలు అమృతం (ఈ ఉపమానం కూడా సరిపోదు) వంటివి. విన్న వారికి నిత్యత్వాన్ని (పరమపదాన్నే) ఇచ్చే శక్తి ఉన్న మాట నాయికది.

110. అసలే ఆ అరవిందలోచనుని మోహించి ఉన్న నాయికను ఉత్సవాల సమయంలో తీసుకొచ్చారు - తిరుతులైవిల్లిమజ్గలము అనే దివ్యక్షేత్రమునకు...ఆపై ఏమైంది?

జ. ఉత్సవాల్లో పెద్ద పెద్ద కోలాహల ధ్వనులు విని భగవద్ధ్యానంలో మగ్నమైపోయి నిశ్చేష్టురాలై స్తబ్దమైన స్థితికి వచ్చి దేవపిరాన్ అంటూ అధరములతో జల్పిస్తూ, కన్నుల వెంట నీరు స్రవిస్తూ, శిథిలురాలై, పరవశమై కరిగిపోతూ ఉన్నది.

111. తిరుతొలైవిల్లిమజ్గలమ్ దివ్యదేశానికి మరొక తిరునామమేమి?

జ. ఇరట్టైతిరుపతి, అవ్వూర్ (స్వామి నమ్మాళ్వార్లు అనుగ్రహించినది).

112. తిరుతొలైవిల్లిమజ్గలమ్ లో పెరుమాళ్ళ తిరునామాలేమిటి?

జ. మూలవర్లు - శ్రీనివాసుడు, అరవిందలోచనన్. ఉత్సవర్లు - దేవపిరాన్, శెన్దామరైకణ్ణన్.



## తి.మొ.(6-5-4), తి.మొ.(6-5-5), తి.మొ.(6-5-6), తి.మొ.(6-5-7)

### ప్రశ్నలు & జవాబులు

**113.** పరమాత్మకు, వాని తిరునామములకు ఆ వైభవం, కాంతి ఎలా వచ్చాయి?
**జ.** నాయిక పలకడం వలన.

**114.** వేదాధ్యయనపరులు వారు అభ్యసించనివి కూడా దర్శిస్తారా? ఎలా?
**జ.** వేదాధ్యయన వైభవం చేత వారు అభ్యసించనివి కూడా దర్శిస్తారు.

**115.** స్వామి ______ "అழగియ మణవాళ పెరుమాళ్" అన్నా, స్వామి ______ "యెమ్బెరుమానార్" అన్నా, స్వామి ______ "తిరువేఙ్గడముడైయాన్" అన్నా, స్వామి నమ్మాళ్వార్లు పరమాత్మ తిరునామానుసంధానం చేసినా భోగ్యంగా ఉంటుంది.
**జ.** స్వామి పరాశరభట్టరు, స్వామి సోమాశియాణ్డాన్, స్వామి అనన్తాళ్వాన్.

**116.** తిరుతాయార్లకున్నది ______, నాయికకు ఉన్నది ______.
**జ.** స్వరూపజ్ఞానం,స్వామి రూప జ్ఞానం.

**117.** స్వామి ______ చరమశ్లోకార్థాన్ని స్వామి ఆళవందార్లకు అనుగ్రహించారు.
**జ.** మణక్కాల్నమ్బి (శ్రీరామమిశ్రులు).



# తి.మొ.(6-5-8), తి.మొ.(6-5-9), తి.మొ.(6-5-10), తి.మొ.(6-5-11)

## ప్రశ్నలు & జవాబులు

**118.** నాయికను ఎవరితో పోలుస్తున్నారు?

**జ.** శ్రీదేవి, భూదేవి, నీళాదేవి.


**119.** ఈ పాశురాలు సేవిస్తే ఏమిటి ఫలం?

**జ.** శ్రియఃపతికి కైంకర్యం చేసే భాగ్యం లభిస్తుంది.

**120.** గుణాష్టకమును వ్రాయండి.

**జ.** గుణాష్టకము -

పరమపదంలో ఉండే పరమపదనాధునికి, ముక్త పురుషునికి ఈ 8 గుణములు ఉంటాయి. 1. అపహత పాప్మత్వం - పుణ్య-పాపరహితుడు (పాపంగాని, పుణ్యంగానీ రెండూ అంటవు) 2. విజరః - ముసలితనం అంటనివాడు 3. విమృత్యుః - మృత్యువు దరి చేరనివాడు 4. విశోకః - శోకస్పర్శ లేనివాడు ఉండదు. 5. విజిగిత్వం - ఆకలి ఉండదు 6. అపిపాసత్వం - దాహం ఉండదు. 7. సత్యకామః - కోరికలు తీరినవాడు. 8. సత్యసంకల్పః - ఫలితాన్ని ఇచ్చే సంకల్పం కలవాడు.



## తి.మొ.(6-5-8), తి.మొ.(6-5-9), తి.మొ.(6-5-10), తి.మొ.(6-5-11)

### ప్రశ్నలు & జవాబులు

121. ఎందుకు "అవ్వారు" అన్నారు?

జ. నాయిక గొంతులో పలికిన తీరు, మాధుర్యం చెలికత్తె గొంతులో పలకడం లేదు. అందుచేత తుల్లై విల్లి మఙ్గలమ్ అని చెప్పకుండా "అవ్వార్" అని చెలికత్తె చెప్తున్నారు.

122. నాయిక నేత్రములు ఎలా ఉన్నాయి? పాశురపదం కూడా వ్రాయండి.


జ. నాయిక నేత్రములు నల్లగా, విశాలంగా ఉన్నాయి. నాయిక శ్రీ-శ్రియఃపతులిద్దరినీ చూడటం చేత విశాలంగా ఉన్నాయి.పాశుర పదం: "కరున్దడమ్ కణ్ణి".

123. తిరుతులైవిల్లిమఙ్గలమ్ దివ్యక్షేత్రంలో 2 సన్నిధిలలో మూలవర్లు _______ నిల్చుని, _______ కూర్చుని దర్శనమిస్తారు.

జ. శ్రీనివాసుడు, అరవిందలోచనుడు.

124. "భగవన్" అంటే ఏమిటి? (గుణముల పరంగా వ్రాయండి)

జ. భగవన్ అనగా (భ) జ్ఞాన-బల, (గ) ఐశ్వర్య-వీర్య, (వ) శక్తి-తేజస్సులతో పాటు అనంత కల్యాణ గుణములు కలవాడు, (న్) హేయ గుణములు లేనివాడు.



## తి.మొ.(6-6) మాలుక్కు పాశురాలు

*1. మాలుక్కు । వైయ మళంద మణాళర్క్కు ।
నీలక్కరు నిర । మేగని యా యర్క్కు ॥
కోల శెంతామరై । కణ్ణర్క్కు । ఎన్ కొంగలర్
ఏల క్కుజ*లి । ఇజం*దదు శంగే ॥ (2) 3506

2. శంగు విల్ వాళ్ తండు । శక్కర క్కైయర్క్కు ।
శెంగనివాయ్ । శెయ్య తామరై కణ్ణర్క్కు ॥
కొంగలర్ తణ్ణం తుజా*య్ । ముడియానుక్కు । ఎన్
మంగై ఇజం*దదు । మామై నిరమే ॥

3. నిరంగరి యానుక్కు । నీడుల కుండ ।
తిరం గిళర్ వాయ్ । శిరు క్కళ్వర వర్క్కు ॥
కరంగియ శక్కర । కై యవనుక్కు । ఎన్
పిరంగిరుం కూందల్ । ఇజం*దదు పీడే ॥

4. పీడుడై నాన్ ముగనై । పడై త్తానుక్కు ।
మాడుడై వైయం । అళంద మణాళర్క్కు ॥
నాడుడై మన్నర్క్కు । త్తూదు శెల్ నంబిక్కు । ఎన్
ప్పాడుడై అల్గుల్ । ఇజం*దదు పణ్ బే ॥

5. పణ్బుడై వేదం । పయంద పరనుక్కు ।
మణ్ పురై వైయం । ఇడంద వరాగర్క్కు ॥
తెణ్ పునల్ పళ్ళి । ఎం దేవ పిరానుక్కు । ఎన్
కణ్బునై కోదై । ఇజం*దదు కర్పే ॥

6. కర్పగ క్కావన । నల్ పల తోళర్క్కు ।
పొర్ శుడర్ కున్రన్న । పూం తణ్ ముడియర్క్కు ॥
నర్పల తామరై । నాణ్ మలర్ కైయర్క్కు । ఎన్
విర్పురువ క్కొడి । తోర్ట్రదు మెయ్యే ॥

7. మెయ్యమర్ పల్ గలన్ । నన్ కణిందానుక్కు ।
పై అరవిననై । పళ్ళి ఇనానుక్కు ॥
కై యొడు కాల్ శెయ్య । కణ్ణపిరానుక్కు । ఎన్
తైయల్ ఇజం*దదు । తన్నుడై చ్చాయే ॥

8. శాయ క్కురుందం । ఒశిత్త తమియర్క్కు ।
మాయ చ్చగడ । ముదైత్త మణాళర్క్కు ॥
పేయప్పిణం పడ । పాలుణ్ పిరానుక్కు । ఎన్
వాశ క్కుజ*లి । ఇజం*దదు మాణ్బే ॥

9. మాణ్ బమై కోలత్తు । ఎమ్మాయ క్కుర ళర్క్కు ।
శేణ్ శుడర్ కున్రన్న । శెం జుడర్ మూర్త్తిక్కు ॥
కాణ్ పెరుం తోర్ట్రత్తు । ఎం కాకుత్త నంబిక్కు । ఎన్
పూణ్ పునై మెన్ములై । తోర్ట్రదు పొర్పే ॥

10. పొర్పమై నీణ్మది । పూం తణ్ తుజా*యర్క్కు ।
మర్పొరు తోళుడై । మాయ ప్పిరానుక్కు ।
నిర్పన పల్ ఉరువాయ్ । నిర్క్కు మాయర్క్కు । ఎన్
కర్పుడై యాట్టి । ఇజం*దదు కట్టే ॥

*11. కట్టెజి*ల్ శోలై । నల్ వేంగడ వాణనై ।
కట్టెజి*ల్ తెన్ కురుగూర్ । శడగోపన్ శొల్ ॥
కట్టెజి*ల్ ఆయిరత్తు । ఇప్పత్తుం వల్లవర్ ।
కట్టెజి*ల్ వానవర్ । పోక ముణ్బారే ॥ (2) 3516

## తి.మొ.(6-6) అవతారిక, తి.మొ.(6-6-1), తి.మొ.(6-6-2), తి.మొ.(6-6-3), తి.మొ.(6-6-4)

### ప్రశ్నలు & జవాబులు

**125.** త్రివిక్రముడుగా దర్శనమిచ్చే దివ్యదేశాలు ఎన్ని? అవి ఏవి? ఏ స్థితులలో వేంచేసారు?

**జ.** 108 దివ్యదేశాలలో పరమాత్మ త్రివిక్రముడిగా దర్శనం ఇచ్చే దివ్య దేశాలు 3. అవి: 24) శీర్గాళి (తిరుకాళీచ్చీరామ విణ్ణగరం) - త్రివిక్రముడుగా ఎడమ పాదం పైకి పెట్టి ఉంటాడు. ఎడమ చేతి వ్రేలు ఒకటి పైకి పెట్టి ఉంటాడు. 73) తిరుక్కోవలూర్ - ఈ స్వామి కుడి పాదం పైకి పెట్టి ఉంటాడు. 81) తిరుఊఅగమ్ (కాఞ్చీపురం) - ఈ స్వామి ఎడమపాదం మధ్యకు పెట్టి ఉంటాడు.

**126.** పరమాత్మ పఞ్చాయుధాలు, వాటి పేర్లు వ్రాయండి.

**జ.** పరమాత్మ పఞ్చాయుధాలు, వాటి పేర్లు : శజ్గ - శ్రీ పాఞ్చజన్యము - శంఖము, విల్ - శార్ఙ్గము - ధనుస్సు, వాళ్ - నందకము - ఖడ్గము, తణ్డు - కౌమోదకి - గద, శక్కరమ్ - సుదర్శనము - చక్రము.



# <u>తి.మొ.(6-6) అవతారిక, తి.మొ.(6-6-1), తి.మొ.(6-6-2), తి.మొ.(6-6-3), తి.మొ.(6-6-4)</u>

## ప్రశ్నలు & జవాబులు


127. ఈ క్రింది వాటిని జతపరచండి:

| "పరమాత్మ" | "నాయిక పోగొట్టుకున్నది" |
|---|---|
| అ) త్రివిక్రముడు | గొప్పతనం |
| ఆ) వటపత్రశాయి | గాజులు |
| ఇ) పఞ్చాయుధధారి | అసాధారణ స్వభావం |
| ఈ) సర్వసృష్టికర్త | కాంతి |

జ)

| | | |
|---|---|---|
| త్రివిక్రముడు | - | గాజులు |
| వటపత్రశాయి | - | గొప్పతనం |
| పఞ్చాయుధధారి | - | కాంతి |
| సర్వసృష్టికర్త | - | అసాధారణ స్వభావం |

**తి.మొ.(6-6) మాలుక్కు పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=cYsSgLROYV4&list=PLaXO6I4dXRbI2ayp2ybrIW12uhc42nC_J&index=5
**తి.మొ.(6-6) మాలుక్కు పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbI2ayp2ybrIW12uhc42nC_J



## తి.మొ.(6-6-5), తి.మొ.(6-6-6), తి.మొ.(6-6-7), తి.మొ.(6-6-8)

### ప్రశ్నలు & జవాబులు

**128.** ఇప్పటి వరకు నాయిక తల్లి (తాయ్ మార్) అవస్థలో ఆళ్వార్లు అనుగ్రహించిన తి.మొ.లు ఎన్ని? అవి ఏవి? మొత్తమెన్ని?

**జ.** తాయ్ మార్ అవస్థలో ఇప్పటివరకు ఆళ్వార్లు అనుగ్రహించిన తి.మొ.లు ప్రస్తుతం జరుగుతున్న మాలుక్కు దశకంతో కలిపి 5 అవి: 1) తి.మొ.(2-4) ఆడియాడి 2) తి.మొ.(4-2) పాలనాయ్ 3) తి.మొ.(4-4) మణ్ణైయిరున్దు 4) తి.మొ.(5-6) కడల్ ఞాలం 5) తి.మొ.(6-6) మాలుక్కు.

**129.** పరమాత్మ పర్యంకమైన ఆదిశేషుని యొక్క ఏవేని 3 గుణములు వ్రాయండి.

**జ.** 1) నాత్తమ్ - పరిమళం 2) మెన్మై - మెత్తదనం (సౌకుమార్యం)
3) కుళిర్ త్తి – చల్లదనం.



## తి.మొ.(6-6-5), తి.మొ.(6-6-6), తి.మొ.(6-6-7), తి.మొ.(6-6-8)

### ప్రశ్నలు & జవాబులు

**130.** ఈ క్రింది వాటిని జతపరచండి:

| "పరమాత్మ స్థితి" | - "నాయిక కోల్పోయినవి" |
|---|---|
| అ) క్షీరసాగరశాయి | - జ్ఞానము |
| ఆ) వరాహస్వామి | - శరీరము |
| ఇ) కల్పవృక్షతోటల వంటి బహుభుజుడు | - స్త్రీత్వము |
| ఈ) శ్రీకృష్ణపరమాత్మ | - లావణ్యము |

| జ. పరమాత్మ స్థితి | - నాయిక కోల్పోయినవి |
|---|---|
| క్షీరసాగరశాయి | - లావణ్యము |
| వరాహస్వామి | - జ్ఞానము |
| కల్పవృక్షతోటల వంటి బహుభుజుడు | - శరీరము |
| శ్రీ కృష్ణ పరమాత్మ | - స్త్రీత్వము |

**131.** అస్త్రమునకు శస్త్రమునకు వ్యత్యాసమేమిటి?

జ. అస్త్రము - మంత్ర సహితంగా ప్రయోగింపబడేది
శస్త్రము - మంత్రం అవసరం లేకుండా ప్రయోగించేది.



## తి.మొ.(6-6-9), తి.మొ.(6-6-10), తి.మొ.(6-6-11)

### ప్రశ్నలు & జవాబులు

**132.** వామన, త్రివిక్రమ, రామావతారాలను ఒకే చోట సేవించుకునే దివ్యదేశమేది?

**జ.** 73వ దివ్యదేశం - తిరుక్కోవలూర్.

**133.** తిరుమల శ్రీనివాసుడు ఎందుకు నిల్చుని ఉంటాడు?

**జ.** మనల్ని (ఈ జీవులను) ఉజ్జీవింప చేయటానికిగా తగిన సమయము కొరకు ఎదురుచూస్తూ నిల్చుని ఉంటాడు తిరుమల శ్రీనివాసుడు.

**134.** మాలుక్కు తి.మొ.కి ఫలశృతి ఏమిటి?

**జ.** విచ్ఛిత్తిలేని, అప్రతిహతమైన నిత్యసూరుల భోగమును (నిత్యమాన కైంకర్యమును) అనుభవిస్తారు.

**135.** మనం ఆశ్రయించవలసిన స్థలమేది? అనుభవించవలసిన స్థలమేది?

**జ.** ఆశ్రయించవలసిన స్థలము - తిరుమల అనుభవించవలసిన స్థలము – పరమపదము.



*1. ఉణ్ణుం శోరుం పరుగునీర్ । తిన్నుం వెర్ట్రిలైయుం ఎల్లాం -
కణ్ణన్ । ఎం పెరుమాన్ ఎన్రెన్రే । కణ్ గళ్ నీర్ మల్గి ॥
మణ్ణినుళ్ అవన్ శీర్ । వళ మిక్క అవన్ ఊర్ వినవి ।
తిణ్ణం ఎన్ ఇళమాన్ పుగుం ఊర్ । తిరుక్కోళూరే ॥ (2) 3517

2. ఊరుం నాడుం । ఉలగముం తన్నైప్పోల్ । అవనుడైయ -
పేరుం తార్ గళుమే పిదర్ట్రి । కర్పువాన్ ఇడరి ॥
శేరుం నల్ వళం శేర్ । పజ*న తిరు క్కోళూర్కే ।
పోరుం గొళ్ ఉరైయిూర్ । కొడియేన్ కొడి పూవైగళే ॥

3. పూవై పైం కిళిగళ్ । పందు తూదై పూం పుట్టిల్ గళ్ ।
యావైయుం తిరుమాల్ । తిరు నామంగళే కూవి ఎజుం* ॥ ఎన్
పావైపోయ్ ఇని । తణ్ పజ*న త్తిరు క్కోళూర్కే ।
కోవై వాయ్ తుడిప్ప । మజై* కణ్ణొడు ఎన్ శెయ్యుంగొలో ॥

4. కొల్లై ఎన్ బర్ కొలో । గుణం మిక్కనళ్ ఎన్బర్ కొలో ।
శిల్లైవాయ్ పెండుగళ్ । ఆయర్ శేరి ఉళ్ళారుం ఎల్లే ॥
శెల్వం మల్గి అవన్ కిడంద । తిరుక్కోళూర్కే ।
మెల్లిడై నుడంగ । ఇళమాన్ శెల్ల మేవినళే ॥

5. మేవినైందు నైందు విళై యాడల్ ఉరాళ్ । ఎన్ శిరు -
తేవి పోయ్ । ఇని తన్ తిరుమాల్ । తిరు క్కోళూరిల్ ॥
పూవియల్ పొజి*లుం । తడముం అవన్ కోయిలుం కండు ।
ఆవియుళ్ కుళిర । ఎంగనే ఉగక్కుం గొల్ ఇన్రే ॥

6. ఇన్రెనక్కు ఉదవాదు అకన్రు । ఇళమాన్ ఇనిప్పోయ్ ।
తెన్ దిశై తిలద మనైయ । తిరు క్కోళూర్కే -
శెన్రు ॥ తన్ తిరుమాల్ తిరుక్కణ్ణుం । శెవ్వాయుం కండు ।
నిన్రు నిన్రు నైయుం । నెడుం కణ్ గళ్ పనిమల్గవే ॥

7. మల్గునీర్ కణ్ణొడు । మైయల్ ఉర్ట్రి మనత్తన ళాయ్ ।
అల్లు నన్ పగలుం । ఎన్రు అజై*త్తు ఇనిప్పోయ్ ॥
శెల్వం మల్గి అవన్ కిడంద । తిరు క్కోళూర్కే ।
ఒల్గి ఒల్గి నడందు । ఎంగనే పుగుంగొల్ ఒశిందే ॥

8. ఒశింద నుణ్ ఇడైమేల్ । కైయై వైత్తు నొందు నొందు ।
కశింద నెంజిన ళాయ్ । కణ్ణనీర్ తుళుంబ చెల్లుంగొళ్ ॥
ఒశింద ఒణ్ మలరాళ్ కొజు*నన్ । తిరు క్కోళూర్కే ।
కశింద నెంజిన ళాయ్ । ఎమ్మై నీత్త ఎం కారిగైయే ॥

9. కారియం నల్లన గళ్ । అవై కాణిల్ ఎన్ కణ్ణనుక్కు ఎన్రు ।
ఈరి యాయ్ ఇరుప్పాళ్ । ఇదెల్లాం కిడక్క ఇని పోఁయ్ ॥
శేరి పల్ పజి* తూవి ఇరైప్ప । త్తిరుక్కోళూర్కే ।
నేరిజై* నడందాళ్ । ఎమ్మై ఒన్రుం నినై త్తిలళే ॥

10. నినైక్కిలేన్ దైవంగాళ్ । నెడుం గణ్ ఇళమాన్ ఇనిపోఁయ్ ।
అనైత్తు ఉలగు ముడైయ । అరవిందలోశన నై ॥
తినైత్తు అనైయుం విడాళ్ । అవన్ శేర్ తిరు క్కోళూర్కే ।
మనైక్కు వాన్ పజి*యుం । నినైయాళ్ శెల్ల వైత్తనళే ॥

*11. వైత్తమా నిదియాయ్ । మదుశూదనై యే అలర్త్తి ।
కొత్తలర్ పొజి*ల్ శూజ్* । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
పత్తు నూర్ట్రుళ్ ఇప్పత్తు । అవన్ శేర్ తిరుక్కోళూర్కే ।
శిత్తం వైత్తు ఉరైప్పార్ । తిగజ్* పొన్నులగు ఆళ్వారే ॥ (2) 3527

## తి.మొ.(6-7) ఉణ్ణప్ శోఱుప్ పాశురాలు

## తి.మొ.(6-7) అవతారిక, తి.మొ.(6-7-1)

### ప్రశ్నలు & జవాబులు

**136.** మనకు తినేది - తిండి, త్రాగేది - నీరు, వేసుకునేది - తాంబూలమ్ అయితే నాయికకు ఇవన్నీ ఏమిటి?

**జ.** మన స్వామి శ్రీకృష్ణుడే.

**137.** నాయిక తిరుక్కోళూరే వెళ్ళి ఉంటుంది అని తల్లి ఎందుకనుకుంటుంది?

**జ.** ఉపాయ అధ్యవసాయం కలిగిన తల్లి)తన కడుపున పుట్టినది, చిన్న వయసులో ఉన్నది, తిరుక్కోళూరు స్వామే ఇంతగా ఆకర్షించగలవాడు, స్వామిని పొందాలనే త్వర కలిగినది, చిన్నపిల్ల సౌకుమార్యము, మార్దవము కలిగినది కనుక నాయిక తిరుక్కోళూరే వెళ్లి ఉంటుంది అని తల్లి అనుకుంటున్నది.

**138.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** స్వామి ఆళ్వందార్లు, స్వామి నంజీయర్, స్వామి పిళ్లై తిరునఱైయూర్ అరయర్, స్వామి అనంతాళ్వాన్, స్వామి రామానుజులు.



## తి.మొ.(6-7) అవతారిక, తి.మొ.(6-7-1)

**ప్రశ్నలు & జవాబులు**

139. తిరుక్కోళూర్ దివ్యక్షేత్రంలో పెరుమాళ్ళ తిరునామమేమిటి?

జ. మూలవర్లు - వైత్తమానిధి పెరుమాళ్, ఉత్సవర్లులు - నిక్షేపవిత్తన్.

140. మనం ఉణ్ణుమ్ శోఱుమ్ పిరాట్టి గురించి చింతించాలా? లేదా కళ్వన్ కొల్లిల్ పిరాట్టి గురించా?

జ. కళ్వన్ కొల్లిల్ పిరాట్టి గురించి ఎందుకంటే కృష్ణయ్యతో జంటగా వెళ్ళినది కనుక. స్వామితో కూడి ఒకరిని ఒకరు చూసుకుంటూ, మోహపడిపోతూ, అల్లరి చేష్టలతో ఇల్లు చేరతారో లేదో అని. కాని ఉణ్ణుమ్ శోఱుమ్ నాయికకు స్వామిని చేరాలని లక్ష్యం ఉన్నది కనుక తప్పక చేరుతుంది. కనుక చింతించనవసరం లేదు.

141. ఉణ్ణుమ్ శోఱుమ్ పిరాట్టి, కళ్వన్ కొల్లిల్ పిరాట్టి అంటే ఎవరు?

జ. ఉణ్ణుమ్ శోఱుమ్ పిరాట్టి - (నమ్మాళ్వార్ల) పరాంకుశ నాయిక కళ్వన్ కొల్లిల్ పిరాట్టి - (పెరియాళ్వార్ల) విష్ణుచిత్త నాయిక. (పెరియాళ్వార్ తిరుమొழిలో).



## తి.మొ.(6-7-2), తి.మొ.(6-7-3)

### ప్రశ్నలు & జవాబులు

142. "పూవై పైమ్ కిళిగళ్ పన్దు తూదై పూమ్ పుట్టిల్ గళ్" అంటే ఏమిటి?

జ. పూవై = నానావర్ణమైన చిలుకలు, పైమ్ కిళిగళ్ = పచ్చని చిలుకలు, పన్దు = బంతి, తూదై = చిన్న పాత్ర, పూమ్ పుట్టిల్ గళ్ = పువ్వులు ఉంచుకొనదగిన పూలసజ్జ.

143. నాయికకు ఏమి ఆనందాన్నిస్తాయి?

జ. నాయికకు శ్రియఃపతి యొక్క తిరునామానుసంధానము, భగవద్గుణానుసంధానము, ద్వయానుసంధానము ఆనందాన్ని ఇస్తాయి.

144. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

జ. స్వామి ఆళవన్దార్లు, శ్రీమన్నాథమునులు, స్వామి నమ్పిళ్ళై గారు.

145. రెండవ పాశురంలో నాయిక తల్లి ఎవరిని ప్రశ్నిస్తున్నది?

జ. పూవై అనే చిన్న పక్షులను తల్లి ప్రశ్నిస్తుంది.



# తి.మొ.(6-7-4), తి.మొ.(6-7-5)

## ప్రశ్నలు & జవాబులు

**146.** తల్లి అసలెందుకు నాయికను గురించి బెంగ పడుతుంది?

**జ.** సర్వేశ్వరుడు పర - వ్యూహాలను వదిలివేసి అర్చామూర్తిగా దిగివచ్చి తాను రక్షకత్వమును వహిస్తుంటే, నాయిక తాను ముందుగా ప్రయత్నం చేసి ఆ రక్షకుని ప్రయత్నాన్ని వమ్ము చేస్తోందే అని, ఆ స్వామి యొక్క రక్షకత్వ లక్షణాన్ని ప్రకాశింపనీయకుండా తాను ప్రయత్నం చేస్తోంది అనేది తల్లి బెంగ.

**147.** అసలు పురుషార్థమేమిటి? (5వ పాశుర పరంగా)

**జ.** పరమాత్మ ఆనందంగా వచ్చి వేంచేసి ఉన్న దివ్య దేశాలను దర్శించి, స్వామిని పరమప్రీతితో సేవించుకోవడమే అసలు పురుషార్థం.

**148.** ఈ ఊరివారు, ప్రక్క ఊరివారు అంటే అంతరార్థమేమిటి?

**జ.** ఈ ఊరివారు అంటే ఉపాయ అధ్యవసాయనిష్ఠ కలవారు. ప్రక్క ఊరివారు అంటే ప్రాప్య త్వరనిష్ఠులు.

**149.** నేటి పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** స్వామి పిళ్లై తిరునఱైయూర్ అరయర్, స్వామి పరాశరభట్టర్, స్వామి నంజీయర్, స్వామి ముదలిఆణ్డాన్, స్వామి ఆచ్చాను, స్వామి శ్రీరామపిళ్ళై (వ్యాసభట్టర్).



# తి.మొ.(6-7-6), తి.మొ.(6-7-7), తి.మొ.(6-7-8), తి.మొ.(6-7-9)

## ప్రశ్నలు & జవాబులు

**150.** సాధారణంగా కవితలకుండే మూడు లక్షణాలేంటి?

**జ.** నారీకేళ పాకము : ఎంతకూ అర్థం కానంత జటిలమైనది.
కదళీ పాకము : ప్రయత్నపూర్వకంగా అర్థమయ్యేది.
ద్రాక్ష పాకము : అత్యంత సులభంగా అర్థమయ్యేది.

**151.** ఆచార్యులు - శిష్యులను; వయసులో పెద్దవారు చిన్నవారిని పొగడవచ్చా, గౌరవించవచ్చా?

**జ.** పరమాత్మ పట్ల ఈడుబడిన వారిని మనకంటే వయస్సులో చిన్నవారైనా; ఆచార్యులు - శిష్యులను పొగడవచ్చు, గౌరవించవచ్చు. అదే శిష్టాచారము.



# తి.మొ.(6-7-6), తి.మొ.(6-7-7), తి.మొ.(6-7-8), తి.మొ.(6-7-9)

## ప్రశ్నలు & జవాబులు

**152.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి, అనుష్ఠాన పర్యంతం మనం అలంబించవలసిన మరొకటి ఏమిటి?

**జ.** పరమాత్మ పట్ల ఈడుబాటు కలిగినవారు మనల్ని స్మరించేలా, అభిమానించేలా ప్రవర్తించడం అనుష్టానపర్యంతం మనము అవలంబించవలసినది.

**153.** నిద్రించే శ్రీరామసౌందర్యాన్ని ఎవరెవరు దర్శించారు?

**జ.** విశ్వామిత్రుడు, సీతమ్మ, లక్ష్మణ స్వామి, గుహన్ పెరుమాళ్.

**154.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

**జ.** స్వామి నంజీయర్, స్వామి నంబిళ్ళై, స్వామి అమ్మణి యాళ్వాన్.




**తి.మొ.(6-7) ఉణ్ణుమ్ శోఱుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=hRPrZ6oE2-A&list=PLaXO6I4dXRbkp1qZxWFg5F8DaEhvAJ_SQ&index=7

**తి.మొ.(6-7) ఉణ్ణుమ్ శోఱుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkp1qZxWFg5F8DaEhvAJ_SQ

## తి.మొ.(6-7-10), తి.మొ.(6-7-11)

### ప్రశ్నలు & జవాబులు

**155.** అసలైన నిధి ఏమిటి? ఎక్కడుంది?


**జ.** అసలైన నిధి ఆ శ్రియఃపతియే. తిరుక్కోళూరు లో వైత్తమానిధి పెరుమాళ్ గా వేంచేసి ఉన్నాడు. ఆ స్వామే మధుసూదనుడు, తనను పొందకుండా అడ్డుకునే విరోధాలను తొలగించువాడు.

**156.** ఈ పాశురాలు సేవిస్తే కలుగు ఫలితమేమిటి?

**జ.** ఈ పదిపాశురములు సేవించిన వారికి పరమపదము యథేష్ట వినియుజ్యమానము అవుతుంది. అళ్వార్ నాయిక, తల్లి పడిన బాధలు లేకుండా అర్చిరాది మార్గంలో ప్రయాణం సాగించి ఆయా లోకాలలో దేవతలు, గణములు ఆహ్వానం పలుకుతూ ఉంటే నిత్యసూరులతో కలసి ప్రయాణం చేస్తారు. ఆళ్వార్ల వలె నిత్య భగవదనుభవాన్ని, కైంకర్యాన్ని పొందుతారు.

**157.** మనం చేసే కర్మలు మనకు పుణ్యపాపాలను ఇస్తాయా?

**జ.** మనం చేసే కర్మలు అచేతనములు. అవి పుణ్యపాపాలను ఇవ్వవు. అందరిలోను అంతర్యామియై సాక్షీభూతంగా ఉండే పరమాత్మయే మనం చేసిన కర్మలకు అనుగుణంగా పుణ్యపాపాలను అనుగ్రహిస్తాడు.



*1. పొన్నులగు ఆళీరో । పువని ముజు*దు ఆళీరో ।
నన్నల పుళ్ళినం గాళ్ । వినై యాట్టియేన్ ఇడందేన్ ॥
మున్నుల గంగళ్  ఎల్లాం పడైత్త । ముగిల్ వణ్ణన్ కణ్ణన్ ।
ఎన్నలం కొండ పిరాన్ తనక్కు । ఎన్ని లైమై ఉరైత్తే ॥  (2)   3528
2. మై అమర్ వాళ్ నెడుంగణ్ । మంగైమార్ మున్బు ఎన్ కై ఇరుందు ।
నెయ్యమర్  ఇన్ అడిశిల్ । నిచ్చల్ పాలొడు మేవీరో ॥
కై అమర్ శక్కరత్తు । ఎన్ కనివాయ్ పెరుమానై కండు ।
మెయ్యమర్ కాదల్ శొల్లి । క్కిళిగాళ్ విరైందు ఓడివందే ॥
3. ఓడివందు ఎన్ కుజ*ల్ మేల్ । ఒళి మామలర్ ఊదీరో ।
కూడియ వండినం గాళ్ । కురు నాడుడై ఐవర్ గట్కాయ్ ॥
ఆడియ మా నెడుందేర్ పడై । నీరెజ* శెర్ట్ర పిరాన్ ।
శూడియ తణ్ తుళవం ఉండ । తూమదు వాయ్ గళ్ కొండే ॥
4. తూమదు వాయ్ గళ్ కొండు వందు । ఎన్ ముల్లైగళ్ మేల్ తుంబికాళ్ ।
పూమదు ఉణ్ణ చెల్లిల్ । వినై యేనై పొయ్ శెయిదు అగన్ర ॥
మా మదువార్ తణ్ తుజా*య్ ముడి । వానవర్ కోనై కండు।
యా మిదువో తక్కవారు । ఎన్న వేండుం కండీర్ నుంగట్కే ॥
5. నుంగట్కు యా నురైక్కేన్ వమ్మిన్ । యాన్ వళర్త కిళిగాళ్ ।
వెం గణ్ పుళ్ళూరుందు వందు । వినై ఏనై నెంజం కవరంద ॥
శెం గణ్ కరు ముగిలై । శెయ్య వాయ్ చ్చెజుం* కర్పగత్తై ।
ఎంగు చెన్రాగిలుం కండు । ఇదువో తక్కవారు ఎన్మినే ॥
6. ఎన్నున్న మాల్ మార్వన్ । ఎన్ కరుం పెరుమాన్ ఎన్ కణ్ణన్ ।
తన్ మన్ను నీళ్ కజ*ల్ మేల్ । తణ్ తుజా*య్ నమక్కన్రి నల్ కాన్ ॥
కన్ మిన్ గళెన్రు ఉమ్మై యాన్ । కర్పియా వైత్త మార్ట్రం శొల్లి ।
శెన్ మిన్ గళ్ తీవినై ఏన్ । వళర్త శిరు పూవైగళే ॥
7. పూవైగళ్ పోల్ నిరత్తన్ । పుండరీకం గళ్ పోలుం కణ్ణన్ ।
యావయుం యావరుమాయ్ । నిన్ర మాయన్ ఎన్నాజి* ప్పిరాన్ ॥
మావైవల్ వాయ్ పిళంద । మదుశూదర్కు ఎన్ మార్ట్రం శొల్లి ।
పావైగళ్ తీర్ కిర్ట్రిరే । వినై  యాట్టియేన్ పాశరవే ॥
8. పాశర వెయిది ఇన్నే । వినైయేన్ ఎనై యూజి*నైవేన్ ।
ఆశరు తూవి వెళ్ళై క్కురుగే । అరుళ్ శెయిదు ఒరునాళ్ ॥
మాశరు నీల చ్చుడర్ ముడి । వానవర్ కోనై కండు ।
ఏశరు నుమ్మై అల్లాల్ । మరు నోక్కిలళ్ పేర్తు మర్ట్రే ॥
9. పేర్తు మర్ట్రోర్ గళై కణ్ । వినై యాట్టియేన్ నాన్ ఒన్రిలేన్ ।
నీర్ తిరై మేల్ ఉలవి । ఇరై తేరుం పుదావి నంగాళ్ ॥
కార్ తిరళ్ మాముగిల్ పోల్ । కణ్ణన్ విణ్ణవర్ కోనై కండు ।
వార్తైగళ్ కొండరుళి ఉరై యీర్ । వైగల్ వంది రుందే ॥
10. వందిరుందు ఉమ్ముడైయ । మణి చ్చేవలుం నీరుం ఎల్లాం ।
అందరం ఒన్రుమిన్రి । అలర్ మేల్ అశైయుం అన్నంగాళ్ ॥
ఎం తిరుమార్వర్కు ఎన్నై । ఇన్న వారు ఇవళ్ కాణ్మిన్ఎన్రు ।
మందిరత్తు ఒన్రు ఉణర్తి ఉరైయీర్ । మరు మార్ట్రంగళే ॥

*11. మార్ట్రింగళ్ ఆయిందు కొండు । మదుశూద పిరాన్ అడిమేల్ ।
నార్ట్రిం గొళ్ పూం పొజి*ల్ శూజ్* । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
తోర్ట్రింగళ్ ఆయిరత్తుళ్ । ఇవైయుం ఒరు పత్తుం వల్లార్ ।
ఊర్ట్రింగణ్ నుణ్ మణర్ పోల్ । ఉరుకా నిర్పర్ నీరాయే ॥ (2) 3538

## తి.మొ.(6-8) పొన్నులగు పాశురాలు

# తి.మొ.(6-8) అవతారిక, తి.మొ.(6-8-1)

## ప్రశ్నలు & జవాబులు

**158.** గతంలో దూతప్రేషణ చేసిన పాశురాలు ఏవి? ఎందుకు? ఈ పొన్నులగులో ఎందుకు చేసారు?

**జ.** తి.మొ.(1-4) అమ్ శిఱైయ - పరమపదంలో ఉన్న స్వామికి ఆయన అపరాధ సహత్వగుణాన్ని గుర్తు చేయమని పక్షులను దూతలుగా పంపారు ఆళ్వార్లు.
తి.మొ.(6-1) వైకల్ - తిరువణ్ వణ్ణూర్ లో స్వామి అక్కడి క్షేత్ర సమృద్ధికి వశపడి తనని మరచిపోయారేమో అని తన స్థితిని తెలియజేయమని దూతప్రేషణ చేసారు.
తి.మొ.(6-8) పొన్నులగాళీరో - స్వామి యొక్క ఐక రస్యాన్ని గుర్తు చేయమని అవతారాలకు, అంతర్యామికి పక్షులను దూతలుగా పంపుతున్నారు.

**159.** "మయర్వఱ మదినలమ్" పొందిన ఆళ్వార్లకు మోహం కలగడం, తెలివి రావడం ఏమిటి?

**జ.** "మోహపడటం" అంటే శబ్దాది విషయములను వదిలిపెట్టి, మనస్సును ఐకాన్తికంగా ఆ పరమాత్మ యొక్క కళ్యాణగుణముల యందు లగ్నము చేయడం. "తెలివి రావడం" అంటే అంతటా పరమాత్మను సేవించుకోగలిగే శక్తి రావటం.

**160.** పక్షులకు నిత్యవిభూతితో పాటు లీలావిభూతిని కూడా ఎందుకు ఇస్తామంటున్నారు నాయిక?

**జ.** నాయిక అంటే పిరాట్టి అవస్థ. ఆ స్వామి సొత్తు అంతా ఈవిడ సొంతమే. ఇక్కడ జ్ఞాన అనుష్ఠానములు రెక్కలుగా గల పక్షులను ఆచార్యులతో పోల్చి జీవాత్మ అయిన నాయికను పరమాత్మ వద్దకు చేర్చినందులకు కన్యాశుల్కంగా, ఆ స్వామి యొక్క నిత్యవిభూతితో పాటు లీలావిభూతి కూడా ఆయన సొత్తే కనుక ఉభయ విభూతులను కానుకగా ఇస్తామంటున్నారు నాయిక.



# తి.మొ.(6-8) అవతారిక, తి.మొ.(6-8-1)

## ప్రశ్నలు & జవాబులు

161. పరమాత్మకు తన ఆర్తిని చెప్పండి (ఎన్ నిలైమై ఉరైత్తే) అని మాత్రమే పక్షులతో ఎందుకు అన్నారు నాయిక?

జ. మన ఆర్తిని వ్యక్తీకరించడమే మనం చేయవలసిన పని. రక్షించడం - రక్షించకపోవడం పరమాత్మ బాధ్యత. పరమాత్మ జగత్ కారణత్వాన్ని గురించి, అవతారాన్ని గురించి అంత స్పష్టంగా చెప్పగలిగిన ఆళ్వార్లు, భగవత్గుణాలకు తమ స్థితిని గురించి మాత్రం స్పష్టంగా చెప్పలేక "నా స్థితిని చెప్పండి" అన్నారు. ఆ స్వామి తప్పక వచ్చి తమను అనుగ్రహిస్తారు అని ఆమె ఉద్దేశ్యం.

162. ఈ లోకంలో చేతనులకుండే 5 దశలు ఏంటి?

జ. జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తిదశ, మోహదశ మరణము.

163. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

జ. స్వామి పరాశరభట్టర్, స్వామి తిరుక్కురుగై పిరాన్ పిళ్ళాన్, స్వామి అరుళాళ పెరుమాళ్ ఎంబెరుమాన్, స్వామి కూరతాళ్వాన్, స్వామి పిళ్ళై ఉఱంగా విల్లిదాసర్, స్వామి ఆళవన్దార్లు, స్వామి అనంతాళ్వాన్, స్వామి పిళ్ళైఅముదనార్లు.

164. పక్షులను _______తో అన్వయం చేసి (స్వాపదేశం) చెప్తారు.

జ. జ్ఞాన - అనుష్ఠానాలే రెక్కలుగా కల ఆచార్యులతో.



# తి.మొ.(6-8-2), తి.మొ.(6-8-3)

## ప్రశ్నలు & జవాబులు

165. పరమాత్మను ఆశ్రయించడానికి ముందుగా ________ను ఆశ్రయించాలి.
జ. ఆచార్యులను.

166. ________కు సమర్పించేటప్పుడు ప్రత్యేక శ్రద్ధతో చేసి సమర్పించాలి.
జ. ఆచార్యుల.

167. పరాఙ్కుశనాయిక పొన్నులగు లో ________ (పర / వ్యూహ / విభవ / అంతర్యామి / అర్చ)కు దూతప్రేషణ చేస్తున్నారు.
జ. విభవ, అంతర్యామిలకు.

168. మొదటి మూడు పాశురాలలో ఎవరెవరితో దూతప్రేషణ చేస్తున్నారు?
జ. పక్షుల గుంపులు, చిలుకలు, తుమ్మెదగుంపులు.




**తి.మొ.(6-8) పొన్నులగు పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=jH1zMYCJg1g&list=PLaXO6I4dXRbkcSsgFCYhR1HgBoRzt8M7e&index=6

**తి.మొ.(6-8) పొన్నులగు పదికం ప్లేలిస్టు -**
https://youtube.com/playlist?list=PLaXO6I4dXRbkcSsgFCYhR1HgBoRzt8M7e

## తి.మొ.(6-8-4), తి.మొ.(6-8-5), తి.మొ.(6-8-6)

### ప్రశ్నలు & జవాబులు

**169.** 4వ పాశురంలో _______తో _______లో ఉన్న స్వామికి దూతప్రేషణ చేసారు.
**జ.** తుమ్మెదలతో, పరమపదములో ఉన్న స్వామికి.

**170.** _______ పాశురంలో పరమాత్మ ఎక్కడున్నా సరే వెళ్ళి, ఆ స్వామి దయ ఇదేనా అని ప్రశ్నించండి అని _______తో అంటున్నారు నాయిక.
**జ.** 5వ పాశురంలో, తాను పెంచిన చిలుకలతో.

**171.** పొన్నులగు అనే తి.మొ.లో ఉయిర్ పాట్టు (ప్రధానమైన పాశురం) ఏది? ఎందుకు?
**జ.** 6వ పాశురం,స్వామి తన శ్రీపాదాల మీద ఉన్న భోగ్యమైన, చల్లనైన, పరిమళము కల తులశిని తనకి మాత్రమే కాకుండా, ఆశ్రితులతో కలిసి పంచుకునే స్వభావం కలవాడు అంటూ స్వామి ఐకరస్యాన్ని "నమక్కు అన్ఱి నల్ కాన్" {మనకు,(ఆశ్రితులకు) తప్ప మరియొకరికి ప్రీతితో ఇవ్వడు} అనే పదం ద్వారా తెలియజేశారు.

**172.** "శిఱు పూవైకళ్" అంటే ఏమిటి?
**జ.** గోరువంకలు లేదా చిన్నచిలుకలు వంటివి.



## తి.మొ.(6-8-7), తి.మొ.(6-8-8), తి.మొ.(6-8-9), తి.మొ.(6-8-10), తి.మొ.(6-8-11)

### ప్రశ్నలు & జవాబులు

173. 7వ పాశురంలో అచేతనమైన _______తో నాయిక దూతప్రేషణ చేసారు.

జ. బొమ్మలతో.

174. మనం పరమాత్మకు మాత్రమే కాకుండా భగవద్భక్తులైన ఆచార్యులకు కూడా ఆకిఞ్చన్యము, అనన్యగతిత్వంతో ఉండాలని _______ పాశురంలో చెప్పారు.

జ. 9వ పాశురంలో.

175. పరమాత్మకు ఒక శ్రీవైష్ణవ స్వామి యొక్క తిరువారాధనలో ఉండుట కన్నా, తి.మొ.యే ధారకంగా ఉన్న _______ దగ్గర ఉండడమే ఇష్టమని నేటి వ్యాఖ్యాన సారాశం.

జ. అరయర్ స్వామి.



## తి.మొ.(6-8-7), తి.మొ.(6-8-8), తి.మొ.(6-8-9), తి.మొ.(6-8-10), తి.మొ.(6-8-11)

### ప్రశ్నలు & జవాబులు

**176.** ఈ తి.మొ. ఫలశృతి ఏమిటి?

**జ.** ఈ 10 పాశురాలు ఎవరైతే సేవిస్తారో వారిలో భక్తి పొంగి పొరలి పరమాత్మ కల్యాణ గుణముల పట్ల నీరై కరిగి పోతారు. నీటి మడుగుల యందున్న సూక్ష్మమైన ఇసుక వలె నీరై కరుగుతారు. వీరి ఆర్తి కూడా శాశ్వతంగా ఉంటుంది.

**177.** తాయార్లతో ఏకాంతంగా కూడిన స్వామికి దూతప్రేషణ చేయమని _______తో చెప్పారు నాయిక.

**జ.** జంట హంసలతో.

**178.** నాయిక 9వ పాశురంలో _______తో దౌత్యం చేయిస్తున్నారు.

**జ.** పెద్ద కొంగలతో.



*1. నీరాయ్ నిలనాయ్ । తీయాయ్ కాలాయ్ నెడువానాయ్ ।
శీరార్ శుడర్ గళ్ ఇరండాయ్ । శివనాయ్  అయనా నాయ్ ॥
కూరార్ ఆజి* వెణ్ శంగేంది । కొడియేన్ పాల్
వారాయ్ । ఒరునాళ్ । మణ్ణుం విణ్ణుం మగిజ*వే ॥    (2)  3539
2. మణ్ణుం విణ్ణుం మగిజ* । కురళాయ్ వలం కాట్టి ।
మణ్ణుం విణ్ణుం కొండ । మాయవమ్మానే ॥
నణ్ణి ఉనైనాన్ । కండుగందు కూత్తాడ ।
నణ్ణి ఒరునాళ్ । ఞాలత్తూడే నడవాయే ॥
3. ఞాలత్తూడే నడందు నిన్రుం । కిడం దిరుందుం ।
శాల ప్పల నాళ్ । ఉగందోరు యిర్గళ్ కాప్పానే ॥
కోల త్తిరుమామగళోడు । ఉన్నై క్కూడాదే ।
శాల ప్పలనాళ్ అడియేన్ । ఇన్నుం తళర్వేనో ॥
4. తళరందు మ్మురిందుం । శకడ వశురర్ ఉడల్ వేరా ।
పిళందు వీయ । తిరుక్కాల్ ఆండ పెరుమానే ॥
కిళరందు పిరమన్ శివన్ । ఇందిరన్ విణ్ణవర్ శూజ* ।
విళంగ ఒరునాళ్ । కాణ వారాయ్ విణ్ మీదే ॥
5. విణ్ మీదు ఇరుప్పాయ్ మలైమేల్ నిర్పాయ్ । కడల్ శేర్ పాయ్ ।
మణ్ మీదు ఉజల్* వాయ్ ।  ఇవర్టుళ్ ఎంగుం మరైందు ఉరైవాయ్ ॥
ఎణ్ మీదియన్ర పుర అండ త్తాయ్ । ఎనదావి
ఉణ్మ్మెదాడి । ఉరుక్కాట్టాదే । ఒళిప్పాయో ॥
6. పాయ్ ఓరడివైత్తు అదన్ కీజ్* । పరవై నిలమెల్లాం
తాయ్ । ఓర్ అడియాల్ । ఎల్లా ఉలగుం తడవంద -
మాయోన్ ॥ ఉన్నై కాణ్బాన్ । వరుంది ఎనైనాళుం ।
తీయోడు ఉడన్ శేర్ మెజు*కాయ్ । ఉలగిల్ తిరివేనో ॥
7. ఉలగిల్ తిరియుం కరుమ గదియాయ్ । ఉలగమాయ్।
ఉలగుక్కే ఓరు ఇరుం ఆనాయ్ । పురండత్తు ॥
అలగిల్ పొలింద । తిశై పత్తాయ వరువేయో ।
అలగిల్ పొలింద । అరివిలే నుక్కు అరుళాయే ॥
8. అరివిలేనుక్కు అరుళాయ్ । అరివార్ ఉయరా నాయ్ ।
వెరికొళ్ శోది మూర్తి । అడియేన్ నెడుమాలే ॥
కిరిశెయిదు ఎన్నై పురత్తిట్టు । ఇన్నుం కెడుప్పాయో ।
పిరిదు ఒన్రి అరియా అడియేన్ । ఆవి తిగైక్కవే ॥
9. ఆవితిగైక్క । ఐవర్కు మైక్కుం శిర్టిరంబం।
పావి ఏనై । పలనీ కాట్టి ప్పడుప్పాయో ॥
తావి వైయుం కొండ । తడం తామరై గట్కే ।
కూవిక్కొళ్ళుం కాలం । ఇన్నుం కురుగాదో ॥

10. కురుగా నీళా । ఇరుది కూడా ఎనై యూజి*।
చిరుగా పెరుగా । అళవిల్ ఇన్బం శేర్ ందాలుం ॥
మరుకాలిని మాయోన్ । ఉనక్కే ఆళాగుం ।
శిరుకాలత్తై ఉరుమో । అందో తెరి ఇలే ॥

*11. తెరిదల్ నినైదల్ । ఎణ్ణల్ ఆగా తిరుమాలుక్కు ।
ఉరియ తొండర్ తొండర్ । తొండన్ శడగోపన్ ॥
తెరియ చ్చొన్న । ఓరాయిరత్తుళ్ ఇప్పత్తుం ।
ఉరియ తొండరాక్కుం । ఉలగ ముండార్కే ॥ (2) 3549

# తి.మొ.(6-9) నీరాయ్ పాశురాలు

## తి.మొ.(6-9) అవతారిక, తి.మొ.(6-9-1), తి.మొ.(6-9-2), తి.మొ.(6-9-3)

### ప్రశ్నలు & జవాబులు

179. 108 దివ్యదేశాలలో పరమాత్మ నిల్చున్న, కూర్చున్న, శయనించిన స్థితులలో వేంచేసినవి ఎన్నెన్ని?

జ. శయనం - కిడన్ద తిరుక్కోలమ్ – 27, కూర్చుని - వీత్తిరున్ద తిరుక్కోలమ్ – 21, నిల్చుని - నిన్ఱ తిరుక్కోలమ్ - 60 దివ్య దేశములలో.

180. ఈ నీరాయ్ పాశురాలలో ప్రణవార్థాన్ని తెలిపే పాశురమేది?

జ. 3వ పాశురం.



## తి.మొ.(6-9) అవతారిక, తి.మొ.(6-9-1), తి.మొ.(6-9-2), తి.మొ.(6-9-3)

### ప్రశ్నలు & జవాబులు

**181.** 3వ పాశురంలో అర్ధపంచకజ్ఞానం తెలుపబడే పాశురపదములు వ్రాయండి.

**జ.** "అడియేన్" - స్వస్వరూపము, "కోలతిరుమామగళోడు తన్నై" - పరస్వరూపము, "ఉయిర్కళ్ కాప్పానే" - ఉపాయస్వరూపము, "ఉన్నై కూడ" - ఫలస్వరూపము, "ఉన్నై కూడాతే - తళర్వేనో" - విరోధి స్వరూపము.

**182.** నమ్పెరుమాళ్ళకు ఆళ్వార్ తిరువరంగ పెరుమాళ్ అరయర్ _______ ప్రబంధ విజ్ఞాపన చేసి, ఆ స్వామిని ప్రసన్నం చేసుకుని, ఉత్తరాది నుండి వచ్చిన వైష్ణవస్వామికి పొన్నచెట్టు వద్ద నమ్పెరుమాళ్ళ నడై అళగు సేవింపచేసారు.

**జ.** తిరుమాలై ప్రబంధము.



## తి.మొ.(6-9-4), తి.మొ.(6-9-5), తి.మొ.(6-9-6), తి.మొ.(6-9-7)

### ప్రశ్నలు & జవాబులు

**183.** చేసేది ఎవరు? చేయించేది ఎవరు? ఫలమిచ్చేది ఎవరు?

**జ.** చేసేది, చేయించేది, ఫలమిచ్చేది అంతా ఆ పరమాత్మే.

**184.** 5వ పాశురంలో పరమాత్మ వేంచేసి ఉన్న 5 స్థానాలను తెలిపే పాశురపదములను వ్రాయండి.

**జ.** 1."విణ్ మీతు ఇరుప్పాయ్" - పరమపదమందు వేంచేసియున్నవాడు (పరమపదము), 2. "మలై మేల్ నిఱ్పాయ్" - తిరుమల యందు నిలచిన వాడు (అర్చావతారము), 3. "కడల్ శేర్ ప్పాయ్" - క్షీరాబ్ధి యందు పవళించిన వాడు (వ్యూహము), 4. "మణ్ మీతు ఉఴల్వాయ్" - భూమిపై సంచరించిన వాడు (విభవావతారములు), 5. "ఇవత్తుళ్ ఎఙ్గుమ్ మఱైన్దు ఉఱైవాయ్" - వీటన్నిటి యందును దాగి వాసము చేయువాడు (అంతర్యామిత్వము).

**185.** "ఆకిఞ్చన్యము - అనన్యగతిత్వం" అంటే ఏమిటి?

**జ.** "ఆకిఞ్చన్యము" - (ఉపాయాంతర శూన్యం) పరమాత్మను పొందడానికి ఆయనే ఉపాయం తప్ప ఇతరములేవీ ఉపాయములు కావు అని ఆయనకు పరతంత్రులమై ఉండి సమస్త భారములను ఆయనపై వేసి నిలువగలగడం. "అనన్యగతిత్వం" - (రక్షకాంతర శూన్యం) మనకు సర్వేశ్వరుడే రక్షకుడు తప్ప వేరెవరూ రక్షకులు కాదు అని నమ్మి ధృడంగా ఉండగలగటం.



## తి.మొ.(6-9-4), తి.మొ.(6-9-5), తి.మొ.(6-9-6), తి.మొ.(6-9-7)

### ప్రశ్నలు & జవాబులు

**186.** అగ్ని ప్రక్కనున్న మైనం వలె తమ స్థితిని ఎందుకు పోలుస్తున్నారు ఆళ్వార్లు?

**జ.** అగ్ని ప్రక్కన ఉంచిన మైనం కరుగుతూ, గట్టిపడుతూ ఉంటుంది. అలాగే ఆళ్వార్లు పరమాత్మకు దూరంగా ఉన్నప్పుడు బాహ్య సంశ్లేషం లభించక కరిగి నీరయి అయిపోతారు (విశ్లేషత్వ దుఃఖిత్వం), పరమాత్మ దగ్గరగా ఉన్నప్పుడు స్థిమితంగా ఉంటారు (సంశ్లేషత్వ సుఖిత్వం).

**187.** 4, 6 పాశురాలలో ఏ అవతారాలను ప్రస్తావించారు?

**జ.** 4వ పాశురంలో కృష్ణావతారాన్ని, 6వ పాశురంలో త్రివిక్రమావతారాన్ని ప్రస్తావించారు.




**తి.మొ.(6-9) నీరాయ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=wOfn2_H7VPU&list=PLaXO6I4dXRbk-3d9zNECLubeW7OBALlu5&index=5

**తి.మొ.(6-9) నీరాయ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbk-3d9zNECLubeW7OBALlu5

# తి.మొ.(6-9-8), తి.మొ.(6-9-9), తి.మొ.(6-9-10), తి.మొ.(6-9-11)

## ప్రశ్నలు & జవాబులు

**188.** విషయాలు చెడ్డవనీ, పరమాత్మ మంచివాడు అనీ ఆళ్వార్లు ఆశ్రయించారా!! అసలు ఆళ్వార్లెందుకు పరమాత్మను కోరుకుంటున్నారు??!!!

**జ.** ఆళ్వార్లు పరమాత్మను ఆశ్రయించుటకు కారణం: విషయాలు అల్పములు అస్థిరములు కనుక అవి చెడ్డవి అనో, పరమాత్మ గొప్పవాడనో కాదు; ఆ సర్వేశ్వరుడే ప్రాప్తమైనవాడు (పొందవలసినవాడు/వకుత్తశేషి/నిరుపాధిక శేషి) కనుక ఆళ్వార్లు ఆశ్రయిస్తున్నారు. పొందదగిన పరమాత్మలోనే అనంత కళ్యాణగుణాలు ఉండడం ఒక భాగ్యవిశేషమే..కానీ అవి ఉన్నందుకు ఆశ్రయించడం అనేది కాదు!

**189.** "శ్రీవాగుక్తి ప్రశస్తి" గ్రంధం ఆధారంగా తిరుమలకు - తిరువాయ్మొళ్ళికు 5 అన్వయాలు ఏమిటి?

**జ.** తిరుమల - 1. పాపాలను పోగోడుతుంది. 2. స్వామి కానీ, కొండ కానీ గొప్పదైన ఉన్నతమైన ఆకారం కలిగి ఉంటారు. 3. పద్మనాభుడైన శ్రీనివాసుడు నివసించి ఉంటాడు. 4. అందమైన ఉద్యానవనాలు ఉంటాయి. 5. కొండమీద వాగులు, తీర్థాలు ప్రవహిస్తూ ఉంటాయి.

తిరువాయ్మొళ్ళి - 1. సేవించడం వల్ల పాపాలు తొలగిపోతాయి. 2. ఉన్నతమైనది, గొప్పది. 3. విశేషమైన అర్థాలతో పరమాత్మ అంతటా వ్యాపించి ఉంటాడు. 4. ఆళ్వార్ల శ్రీ సూక్తులనే పుష్పాలతో కూడిన ఉద్యానవనాలు ఉంటాయి. 5. దివ్యశృంగారం, అద్భుతం, (పరమాత్మ కళ్యాణ గుణాలు) మొదలైన రసప్రవాహాలు ఉంటాయి. అందుచేత తిరువాయ్మొళ్ళి దివ్య ప్రబంధం శ్రీవేంకటాద్రితో సమానం అని భావింపబడుతున్నది.



# తి.మొ.(6-9-8), తి.మొ.(6-9-9), తి.మొ.(6-9-10), తి.మొ.(6-9-11)

## ప్రశ్నలు & జవాబులు

190. "నీరాయ్ నిలనాయ్" పాశురాలు సేవిస్తే కలుగు ఫలమేమిటి?

జ. సర్వరక్షకుడైన సర్వేశ్వరునికి (వటపత్రశాయికి) అనన్యార్హ శేషభూతులవుతారు.

191. స్వామి తిరుక్కురుగై పిరాన్ పిళ్ళాన్ ______ అంటూ స్మరిస్తుంటే, స్వామి ______ బాధపడ్డారట.

జ. స్వామి తిరుక్కురుగై పిరాన్ పిళ్ళాన్ "కూవి క్కొళ్ళుం కాలమ్ ఇన్నుం కురుకాతో" అంటూ స్మరిస్తుంటే స్వామి నంజీయర్ బాధపడ్డారట.

192. ______ అనే పక్షిని ముందుగా రాగాలాపనతో, పిమ్మట కఠోరమైన డప్పు ధ్వనులతో వలలో వేస్తారు.

జ. "అశుణమ్" అనే పక్షి.

193. పరమాత్మకు చేసే క్షణకాల శ్రీపాద కైంకర్యము - నిత్యమైన ఆత్మానుభవముకు ______ వ్యత్యాసం ఉంది.

జ. పర్వతానికి పరమాణువుకు ఉన్నంత.



*1. ఉలగం ఉండ పెరువాయా । ఉలప్పిల్ కీర్తి అమ్మానే ।
నిలవుం శుడర్ శూజ్*ఒళి మూర్తి । నెడియాయ్ అడియేన్ ఆరు ఇరే ॥
తిలదం ఉలగు క్కాయ్ నిన్ర । తిరువేంగడత్తు ఎంబెరుమానే ।
కులతొల్ అడియేన్ ఉనపాదం । కూడు మారు కూరాయే ॥ (2) 3550

2. కూరాయ్ నీరాయ్ నిలనాగి । కొడువల్ అశురర్ కులమెల్లాం ।
శీరా ఎరియుం తిరునేమి వలవా । దైవ క్కోమానే ॥
శేరార్ శునై తామరై శెం తీ మలరుం । తిరువేంగడత్తానే ।
ఆరా అన్బిల్ అడియేన్ । ఉన్నడిశేర్ వణ్ణ మరుళాయే ॥

3. వణ్ణ మరుళ్ కొళ్ అణిమేగ వణ్ణా । మాయ అమ్మానే ।
ఎణ్ణం పుగుందు తిత్తిక్కుం అముదే । ఇమైయోర్ అదిపతియే ॥
తెణ్ణల్ అరువి మణి పొన్ ముత్తలైక్కుం । తిరువేంగడత్తానే ।
అణ్ణలే ఉన్నడి శేర । అడియేర్కు ఆవా వెన్నాయే ॥

4. ఆవా వెన్నాదు ఉలగత్తై అలైక్కుం । అశురర్ వాణాల్ మేల్ ।
తీవాయ్ వాళి మజై* పొజిం*ద శిలైయా । తిరుమామగళ్ కేళ్వా -
దేవా ॥ శురర్ గళ్ ముని క్కణంగళ్ విరుంబుం । తిరువేంగడ త్తానే ।
పూవార్ కజ*ల్ గళ్ అరువినైయేన్ । పొరుందు మారు పుణరాయే ॥

5. పుణరా నిన్ర మరం ఏజుం* । అన్రు ఎయిద ఒరువిల్ వలవా వో ।
పుణర్ ఏయ్ నిన్ర మరం ఇరండిన్ । నడువే పోన ముదల్వా వో ॥
తిణరార్ మేగ మెన క్కరిళు శేరుం । తిరువేంగడ త్తానే ।
తిణరార్ శార్ ం గత్తు ఉనపాదం । శేర్వదు అడియేన్ ఎన్నాళే ॥

6. ఎన్నాళే నాం మణ్ణలంద । ఇణై తామరై గళ్ కాణ్బ దర్కెన్రు ।
ఎన్నాళుం నిన్రు ఇమైయోర్ గళ్ ఏత్తి । ఇరైంజి ఇన మిన మాయ్ ॥
మెయినాన్ మనత్తాల్ వజి*పాడు శెయ్యుం । తిరువేంగడ త్తానే ।
మెయినాన్ ఎయిది ఎన్నాళ్ । ఉన్ అడిక్కళ్ అడియేన్ మేవు వదే ॥

7. అడియేన్ మేవి అమర్ గిన్ర అముదే । ఇమైయోర్ అదిపతియే ।
కొడియా అడు పుళ్ ఉడైయానే । కోల క్కనివాయ్ పెరుమానే ॥
శెడియార్ వినైగళ్ తీర్ మరుందే । తిరువేంగడత్తు ఎంబెరుమానే ।
నొడియార్ పొజు*దుం ఉనపాదం । కాణ నోలాదు ఆర్తేనే ॥

8. నోలాదు ఆర్తేన్ ఉనపాదం । కాణ ఎన్రు నుణ్ ఉణర్విల్ ।
నీలార్ కండత్తు అమ్మానుం । నిరై నాన్ముగనుం ఇందిరనుం ॥
శేలేయ్ కణ్ణార్ పలర్ శూజ* విరుంబుం । తిరువేంగడ త్తానే ।
మాలాయ్ మయక్కి అడియేన్ పాల్ । వందాయ్ పోలే వారాయే ॥

9. వందాయ్ పోలే వారాదాయ్ । వారాదాయ్ పోల్ వరువానే ।
శెం తామరై క్కణ్ శెంగనివాయ్ । నాల్ తోళ్ అముదే ఎనదుయిరే ॥
శిందామణి గళ్ పగరల్లై పగల్ శెయ్ । తిరువేంగడ త్తానే ।
అందో అడియేన్ ఉనపాదం । అగల కిల్లేన్ ఇరైయుమే ॥

*10. అగల గిల్లేన్ ఇరైయు మెన్రు । అలర్ మేల్ మంగై ఉరైమార్బా ।
నిగరిల్ పుగజా*య్ ఉలగం మూన్రుడైయాయ్ । ఎన్నై ఆళ్వానే ॥
నిగరిల్ అమరర్ముని క్కణంగళ్ విరుంబుం । తిరువేంగడ త్తానే ।
పుగల్ ఒన్రిల్లా అడియేన్ । ఉన్ అడిక్కీజ్* అమరందు పుగుందేనే ॥ (2)
*11. అడిక్కీజ్*అమరుందు పుగుందు। అడియీర్ వాజ్* మిన్ ఎన్రెన్రు అరుళ్ కొడుక్కుం ।
పడి క్కేజి*ల్లా ప్పెరుమానై । పజ*న కురుగూర్ చడగోపన్ ॥
ముడిప్పాన్ శొన్న ఆయిరత్తు । తిరు వేంగడత్తుక్కు ఇవై పత్తుం ।
పిడిత్తార్ పిడిత్తార్ వీర్ట్రి రుందు । పెరియ వానుళ్ నిలావు వరే ॥ (2) 3560

## తి.మొ.(6-10) ఉలగమ్ ఉణ్డ పాశురాలు

## తి.మొ.(6-10) అవతారిక, తి.మొ.(6-10-1)

### ప్రశ్నలు & జవాబులు

194. ఈ "ఉలగమ్ ఉణ్ణ" తి.మొ.లో _______ ప్రధానంగా చెప్పారు. (ప్రాప్యం/ప్రాపకం)

జ. ప్రాపకం.

195. ఈ తి.మొ. _______ అర్థాన్ని ప్రతిపాదిస్తుంది. (అష్టాక్షరీ/ద్వయం/చరమం)

జ. చరమ శ్లోకం.

196. ఆళ్వార్లు ఈ తి.మొ.లో _______ పురుషకారంతో _______ శ్రీపాదములకు _______ పాశురంలో శరణాగతి చేసారు.

జ. ఆళ్వార్లు ఈ "ఉలగముండ" తిరువాయ్మొళిలో అలర్మేల్మంగమ్మ పురుషకారంతో తిరుమల శ్రీనివాసుని శ్రీపాదములను 10వ పాశురంలో శరణాగతి చేసారు.

197. ఈ తి.మొ.లో _______ వైభవాన్ని 9 పాశురాలలో చెప్పారు.

జ. తిరుమల శ్రీనివాసుని.

198. పరమాత్మ షాడ్గుణ్య విగ్రహుడు అనడంలోని 6 గుణాలేమిటి?

జ. పరమాత్మ షాడ్గుణ్య విగ్రహుడు. ఆ ఆరు గుణములు వరుసగా జ్ఞానము, బలము, ఐశ్వర్యము, వీర్యము, శక్తి, తేజస్సు.



# తి.మొ.(6-10-2), తి.మొ.(6-10-3), తి.మొ.(6-10-4)

## ప్రశ్నలు & జవాబులు

199. పాపాలు ఎలా వస్తాయి?

జ. పరమాత్ముడైన శ్రీమన్నారాయణునికి కోపం తెప్పించే పనులు చెయ్యడం వలన మనకు పాపాలు వస్తాయి.

200. పరమాత్మకు ఇష్టమైన పని ఏమిటి? (ప్రపన్నుల లక్షణం)

జ. చేతనులు ఇతర చేతనుల కలతలను చూసి కలత చెందడాన్ని యిష్టపడతాడు.

201. చరమోపాయము/పంచమోపాయము/అంతిమోపాయము ఉందా? లేదా?

జ. చరమోపాయము/పంచమోపాయము/అంతిమోపాయము అనేది ఉంది. అదే "ఆచార్య అభిమానమే ఉత్తారకం అనే ఆచార్య నిష్ఠ". (పాశుర వ్యాఖ్యానాన్ని అనుసరించి స్వామి నఙ్జీయర్ గారు చరమోపాయం లేదు అని స్వామి నమ్పిళ్ళైకు చెప్పారు).

202. ఆళ్వార్లకు స్వరూపనిరూపకము ఏమిటి?

జ. ఆళ్వార్లకు పరమాత్మ పట్ల ఉన్న అపారమైన ప్రేమయే స్వరూపనిరూపకం.

203. తిరుమలలో నేతితోను, నూనెతోనూ కాకుండా _______తో వెలిగే దీపాలు (వంటి తామరలు) ఉంటాయి.

జ. తిరుమలలో నేతితో కాకుండా, నూనెతో కాకుండా నీటితో వెలిగే దీపాలుంటాయి.



## తి.మొ.(6-10-5), తి.మొ.(6-10-6), తి.మొ.(6-10-7)

### ప్రశ్నలు & జవాబులు

**204.** స్వామికి ఆరగింపు చేసే ముందు ఏ పాశురాలు సేవించాలని స్వామి పరాశర భట్టరువారు చెప్పారు?

**జ.** తి.మొ.(6-10-7) - "అడియేన్ మేవి అమర్ కిన్ద అముతే", తిరుమాలై 2వ పాశురం - "పచ్చై మామలై పోల్" వంటి పాశురములు.

**205.** "నిత్యసూరులు త్రికరణములతో శ్రీనివాసునికి కైంకర్యం చేయాలనుకున్నారు"... త్రికరణములను సూచించు పాశురమేది? పాశురపదమేది??

**జ.** 6వ పాశురం. "మెయ్ న్నా మనత్తాల్" అనేది పాశుర పదం. మెయ్ - శరీరము, న్నా - నాలుక, మనత్తాల్ - మనస్సు చేత త్రికరణములతో చేసే త్రివిధ కైంకర్యములను సూచిస్తున్నారు.

**206.** 5వ పాశురంలో మొదటి రెండు పాదములలో ______, ______ చెప్పారు.

**జ.** సప్త సాలవృక్ష భంజన, యమళార్జున భంజన.

**207.** ఏ పాశురంలో త్రివిక్రముని పాద సౌందర్యం చెప్పారు?

**జ.** 6వ పాశురంలో.



# తి.మొ.(6-10-8), తి.మొ.(6-10-9)


**ప్రశ్నలు & జవాబులు**

**208.** బ్రహ్మరుద్రేంద్రాదులు ఆశ్రయించేది ఎవరిని?

**జ.** బ్రహ్మరుద్రేంద్రాదులు తిరుమల శ్రీ వేంకటేశ్వరుని ఆశ్రయిస్తారు.

**209.** "వస్తాడనుకున్నప్పుడు రాడు! రాడనుకున్నప్పుడు వస్తాడు స్వామి!" ఎవరెవరి విషయంలో?

**జ.** ఆశ్రితుల విషయంలో పరమాత్మ వస్తాడనుకుంటే రాడు కానీ అనాశ్రితుల విషయంలో రాడనుకుంటే వస్తాడు. అదే ఆళ్వార్ల విషయంలో పరమాత్మ వస్తాడనుకుంటే ప్రత్యక్షంగా రాడు, రాడనుకున్నప్పుడు అంతర్యామి కాబట్టి దహరాకాశంలో ప్రత్యక్షమౌతాడు.



## తి.మొ.(6-10-8), తి.మొ.(6-10-9)


### ప్రశ్నలు & జవాబులు

**210.** ఆళ్వార్లు శరణాగతి చేసిన తి.మొ.లు ఎన్ని? అవి ఏవి?

**జ.** ఆళ్వార్లు మొత్తం ఐదు తిరువాయ్మొళ్లిలలో పరమాత్మకు శరణాగతి చేసారు. అవి తి.మొ.(5-7) - "నోత్తనోన్బు", తి.మొ.(5-8) - "ఆరావముదే", తి.మొ.(5-9) - "మానేయ్ నోక్కి", తి.మొ.(5-10) - "పిఱందవాఱుమ్", తి.మొ.(6-10) - "ఉలగమ్ ఉణ్ణ".

**211.** ఎవరెవరు తమ భార్యాసమేతంగా స్వామిని ఆశ్రయించినట్లు వ్యాఖ్యానంలో ప్రస్తావించారు?

**జ.** బ్రహ్మరుద్రేంద్రాదులు వారి అర్ధాంగులైన సరస్వతి, ఉమ, శచీదేవులతో అనగా బ్రహ్మ సరస్వతితో, రుద్రుడు ఉమాదేవితో, ఇంద్రుడు శచీదేవితో పరమాత్ముడైన తిరువేంకటాచలపతిని ఆశ్రయించినట్లు పాశురంలో ప్రస్తావించబడింది. సుగ్రీవుడు, సముద్రుడు మరియు కాళీయుడు భార్యాసమేతంగా స్వామిని ఆశ్రయించినట్లు వ్యాఖ్యానంలో ప్రస్తావించబడింది.



# తి.మొ.(6-10-10)

## ప్రశ్నలు & జవాబులు

212. మోక్షమిచ్చే స్వామి, మోక్షాన్ని కోరుకునే జీవుడు..ఇరుపక్షాలవారు ఉండగా ఎందుకు పిరాట్టి పురుషకారం (సిఫారసు)తో స్వామిని ఆశ్రయించాలి?

జ. సకల చేతనులను రక్షించు వాడు శ్రీమన్నారాయణుడే. అతనిని ఆశ్రయించిన చేతనుని చేతల వలన పరమాత్మకు ఆగ్రహం వస్తే ఆ చేతనుణ్ణి పరమాత్మ శిక్షించడానికి కూడా వెనుకాడడు. అదే చేతనుడు ముందుగా అమ్మను ఆశ్రయిస్తే, ఆ చేతనుణ్ణి శిక్షింప దలచిన పరమాత్మ, వానిని క్షమించి ఉద్ధరించే ప్రయత్నం చేస్తాడు. అందువలన మోక్ష ప్రదాత అయిన పరమాత్మ, మోక్ష గ్రహీత అయిన జీవాత్మ ఉన్నప్పటికినీ...పురుషకార స్వరూపిణియైన శ్రీమహాలక్ష్మి తాయార్ల పురుషకారంతోనే శ్రీమన్నారాయణుని ఆశ్రయించాలి.

213. "శ్రీ" అంటే ఆరు అన్వయాలు (అర్థాలు) ఏంటి?

జ. శ్రీ అంటే ఆరు అన్వయాలు (అర్థాలు): - 1. "శ్రీయతే" అంటే చేతనుల చేత ఆశ్రయింపబడునది. 2. "శ్రయతే" అంటే పరమాత్మను ఆశ్రయించునది. 3. "శృణోతి" అంటే ఆశ్రితుల విన్నపములను వినునది. 4. "శ్రావయతి" అంటే ఆశ్రితులను సంరక్షింపుమని పరమాత్మకు చెప్పునది. 5. "శృణాతి" అంటే ఆశ్రితుల దోషములను తొలగించునది. 6. "శ్రీణాతి" అంటే ఆశ్రితులను పరమాత్మ రక్షించునట్లు చేసి వారిని పరిపాలించునది.

214. శరణాగతునకు ఉండాల్సిన రెండు లక్షణాలు ఏమిటి?

జ. శరణాగతునకు ఉండవలసిన రెండు లక్షణములు - ఆకించన్యము (ఉపాయరాహిత్యము), అనన్యగతిత్వము (రక్షకాంతర శూన్యత్వము).



## తి.మొ.(6-10-10)

### ప్రశ్నలు & జవాబులు

**215.** కాకాసురుడు - రావణాసురులలో ఎందుకు రావణాసురుడు మాత్రమే హతుడైనాడు?

**జ.** కాకాసురుడు క్షంతవ్యుడు కానప్పటికినీ సీతమ్మ సమక్షములో శ్రీరామచంద్ర స్వామిని ఆశ్రయించాడు. నిజానికి వాడు ఆశ్రయించలేదు. ఆ విధంగా సీతమ్మే చేసి కాకాసురుడు వధింపబడకుండా కాపాడింది. కాకాసురుడు సంరక్షింపబడడానికి సీతమ్మ పురుషకారమే కారణం. రావణుడు శ్రీరామచంద్రుని శరణు వేడుమని చెప్పిన సీతమ్మ మాటలను లెక్క చెయ్యలేదు. అంతేకాక సీతమ్మ శ్రీరామచంద్రునితో చేరి ఉండని వేళలో యుద్ధ రంగంలో శ్రీరామచంద్రునితో యుద్ధానికి తలపడి, వధింప బడ్డాడు.

**216.** అకలకిల్లేన్ పాశురం ______ అర్ధ ప్రతిపాదితమైనది అని పూర్వాచార్యుల నిర్వాహమ్.

**జ.** ద్వయ మంత్రార్ధ ప్రతిపాదితమైనదని పూర్వాచార్యుల దృఢాభిప్రాయం.

**217.** ప్రపత్తికి కావలసిన ముఖ్యమైనది ఏది?

**జ.** ప్రపత్తికి కావలసిన అత్యంత ముఖ్యమైనది రుచి. (పరమాత్మ పట్ల ప్రేమ).

**218.** కర్మ-జ్ఞాన-భక్తి యోగములకంటే ______ సులభమైనది.

**జ.** కర్మ-జ్ఞాన-భక్తి యోగముల కంటే శరణాగతి (ప్రపత్తి) అత్యంత సులభమైనది.



# తి.మొ.(6-10-11)

## ప్రశ్నలు & జవాబులు

219. తిరుమల శ్రీనివాసుడు ఎలా వేంచేసి ఉంటాడు? (పాశురం ప్రథమపాదం అన్వయంతో వ్రాయండి)

జ. తన శ్రీపాదపద్మములే మనకు రక్షకమనీ, వాటినే ఆశ్రయించమని మనకు సూచిస్తున్న విధంగా వేంచేసి ఉంటాడు.

220. ఈ "ఉలగమ్ ఉణ్ణ" పాశురములు సేవించిన వారికి కలుగు ఫలమేమిటి?

జ. పరమపదమునకు వేంచేసి, పరమాత నిత్య కైంకర్యానుభవం పొందుతారు.

**తి.మొ.(6-10) ఉలగమ్ ఉణ్ణ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=OVVaF_R7Ypc&list=PLaXO6I4dXRbni2gKEYP5sZ4T-kJxpCLYM&index=8

**తి.మొ.(6-10) ఉలగమ్ ఉణ్ణ పదికం ప్లేలిస్టు -**
https://youtube.com/playlist?list=PLaXO6I4dXRbni2gKEYP5sZ4T-kJxpCLYM



భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru & Vamsidhar Chunduru*